పాఠకులపై
సినిమా రంజని
సమ్మోహనాస్త్రం!!
విజయదశమికి విడుదల

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

ANDHRA PATRIKA—Regd. No. H/HD 231—Licenced to post without prepayment - హైదరాబాద్ - గురువారం - 25-9-1986 - సంపుటం: 73 - సంచిక 172 - పుటలు: 8 - వెల: 80 పైసలు - ★ HYDERABAD EDITION

అమృతాంజన్
స్ట్రాంగ్ పెయిన్ బామ్

అభిమానుల తొక్కిసలాట; పోలీసుల లాఠీఛార్జి

వర్షంవల్ల వన్‌డే మాచ్ రద్దు

రవిశాస్త్రి బౌలింగ్ — డీన్ జోన్స్ బ్యాటింగ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబరు 23

భారత—ఆస్ట్రేలియా జట్ల మధ్య బుధవారం ఇక్కడ జరిగిన క్రికెట్ మాచ్ చూసి ఆనందించేందుకు వచ్చిన క్రికెట్ అభిమానులు పోలీసుల లాఠీ దెబ్బలను కనీ చూశారు.

వర్షంవల్ల ఈ ఆట రద్దయిన విషయం తెలిసిందే. ఆస్ట్రేలియాజట్టు 47 ఓవర్‌లలో అదనపు బెల్లు సహా 242 పరుగులు చేసింది. ఆట నిల్చిపోయేటప్పటికి భారతస్కోరు 41 పరుగులు.

హైదరాబాదు లోని లాల్‌బహదూర్ స్టేడియంలో భారత—ఆస్ట్రేలియా జట్ల మధ్య ప్రారంభమైన ఒకరోజు ఇంటర్నేషనల్ క్రికెట్ మాచ్‌ను చూసేందుకు ఈ ఉదయం 6 గంటలకే ప్రేక్షకులు స్టేడియానికి రావడం ప్రారంభించారు. ఉన్న స్టేడియం చుట్టూ ప్రక్కల షెడ్డుల్లో టికెట్లు విక్రయిస్తున్నప్పుడు టికెట్లులేనివాడు వాటిని కొనగోలు చేసుకోవడానికి గుంపులు గుంపులుగా పోవడంతో అక్కడ తొక్కిసలాటలు జరిగాయి. వీరిని చెదరగొట్టేందుకు ఆశ్వక పోలీస్ దళం లాఠీ ఛార్జి చేయవలసి వచ్చింది.

టికెట్లు ఉన్నవాడు స్టేడియంలో ప్రవేశించేందుకు గేట్ల వద్ద పొడవాటి క్యూలో వాడు తీరి నిలబడ్డాడు. బ్లాక్ టికెట్లు కొనగోలుకు చేసిన ఖర్చాన్ని పోలీసుల లాఠీలతో చెదర గొట్టడంతో టికెట్లుగలవారు గూడా పోలీసుల లాఠీలకు భయపడి కొందరు తిరుగు ముఖం పట్టవలసి వచ్చింది.

ఎంతో కాంగారూ మాచ్‌ను చూడాలని ఆసక్తితోగల క్రికెట్ ప్రేమాభిమానులకు మధ్యాహ్నం 2.40 గంటలకు వర్షం పడి ఆట ఆగిపోవడంతో నిరుత్సాహపడ్డారు.

వర్షం పడే సమయానికి భారతజట్టులోని శ్రీ రవిశాస్త్రి, శ్రీ అజారుద్దిన్ బ్యాటింగ్ చేస్తున్నారు. కొద్దిసేపు వర్షాన్ని లక్ష్యపెట్టకుండా ఆడినప్పటికి చినుకులు క్రమేపీ పెద్దవి కావడంతో ఆటను నిలుపు చేశారు.

పిచ్ తడిసి పోకుండా ఉండేందుకు టార్పాలిన్ కప్పారు.

వర్షం పెద్దది కావడంతో ప్రేక్షకులు అంతవరకు తాము కూర్చున్న కుర్చీలు తలపై పెట్టుకొని తడవకుండా ఉండేందుకు ప్రయత్నించారు.

తుంపరగా ప్రారంభమైన వర్షం పెద్దది కాగానే యిక ఆట సాగదనే దృఢనిశ్చయానికి వచ్చిన కొందరు యువకులు మాచ్ క్రికెట్ ప్రారంభించారు. మరో బృందం పిచ్‌మీద కప్పిన టార్పాలిన్ మీద నృత్యం చేసి ది. వర్షం ఎంతకూ తగ్గకపోవడంతో ఓపిక నశించిన కొందరు కుర్చీలను నేల మీదికి విసిరికొట్టాడు. స్టేడియం బయటికి విసిరేసిన కుర్చీలను ఓర్వాహకులు పోగు చేయడం కనిపించింది.

క్రీడాకారులకోసం తీసుకువెళుతున్న పానీయాల ట్రేను ప్రేక్షకులు లాక్కుని నీళ్లాలను తామే భాగీ చేశారు.

కెపానీకి మించి కాంప్లిమంటరీ పాస్‌లు, టికెట్లు ఇవ్వడంతో స్టేడియంలో అయోమయ పరిస్థితి ఏర్పడింది.

బ్లాక్ మార్కెట్లో టికెట్లు విక్రయిస్తున్నట్లు, క్రమతప్పిన వ్యక్తులకు (వి.ఐ.పి.) పాస్‌లు ఇవ్వడంలో హైదరాబాదు క్రికెట్ అసోసియేషన్ అక్రమాలకు పాల్పడినట్లు అనేక మంది ఏర్పాటు చేశారు.

టికెట్లులేని కొందరు గేటు దాటి గోడలు దూకి వెళ్ళడం కూడా కనిపించింది.

ఆస్ట్రేలియా భారత జట్టు మధ్య రావు పాస్‌ట్రాను క్రికెట్ మాచ్ ఈ ఉదయం 9.25 గంటకు ప్రారంభమైనప్పటికీ, ఉదయం 6 గంటలకే ప్రేక్షకులు స్టేడియానికి రావడం ప్రారంభించారు.

పాసులు గల కొందరు జర్నలిస్టులు వి. ఐ. పి. లు స్టేడియం లోపలికి ప్రవేశం లభించక వెనక్కి వెళ్ళిపోయారు.

స్టేడియం లోపల గూడా ప్రేక్షకులలో తొక్కిసలాట జరగడంలో పోలీసులు వల్లంగా లాఠీఛార్జి చేయవలసివచ్చింది.

టికెట్లుకొని లోపలకు వెళ్ళి గూడా మాచ్ చూడలేని పరిస్థితి ఏర్పడి పబ్లిక్ స్కూల్ విద్యార్థి శ్రీ ఆదిత్య ఆటముందలయిన అరగంటకే తిరిగి బయటకు వచ్చేశాడు. లోపల మాచ్ చూసేందుకు వీలు లేకుండా పోలీసులు అడ్డంగా నిల బడటంతో విసుగెత్తి తాను వచ్చేసినట్లు ఆయన పత్రికల వారికి చెప్పాడు.

హైదరాబాదు క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఎ. ఎస్. రామమోహన రావు పాసులను అక్రమంగా పంచిపెట్టిన వారిని అనేక మంది విమర్శిస్తున్నారు. వి. ఐ. పి. లు శీఘ్రంగా విమర్శించారు.

స్టేడియం చుట్టూగల ఆకాశహర్మ్యాలైన దిక్కన్‌టవర్స్. అయాకార్‌భవన్ ప్రక్కగల భవనాలపై నుండి అనేక మంది క్రికెట్ మ్యాచ్‌ను తిలకిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, తిరుపతిదారాలు, టీ, సిగరెట్లు, పాన్‌లు విక్రయించే వ్యాపారులు స్టేడియం చుట్టు చేరి విపరీతమైన ధరలకు వాటి విక్రయిస్తున్నారు.

ఆట మొదలైన కొద్ది గంటల వరకు గూడా టికెట్లు దొరకని అనేకమంది మహిళలతో సహా ఇతర ప్రజాసేకరం బ్లాక్‌లో తమకు టికెట్లు దొరికితే లోపలికి పోవచ్చునే ఆశతో ఎదురు చెన్నులు చూడడం కనిపించింది. ఇరవై రూపాయల టికెట్లును 175 రూపాయలకు గూడా విక్రయించినట్లు తెలిసింది.

(ఆట వివరాలు రేవ పేజీ)

వివాదాస్పద గూర్ఖా ఉద్యమ సమస్యపై పశ్చిమబెంగాల్ కాంగ్రెస్(ఐ) ఊగిసలాట

కలకత్తా, సెప్టెంబరు 24 :

గూర్ఖా ఉద్యమంపై ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి చేసిన వ్యాఖ్యానం వల్ల పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ (ఐ) ప్రచార వ్యూహం రూపకల్పనలో యిబ్బందులు ఎదురవుతున్నాయి. గూర్ఖా ఉద్యమం జాతి వ్యతిరేకం కాదని ప్రధాని, బెంగాల్ పశ్చిమ బెంగాల్ పిసిసి(ఐ) ప్రకటించడం తెలిసిందే.

గూర్ఖాలాండ్ సమస్యపై కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఏ వైఖరి అవలంబించాలనే విషయంలో రాష్ట్ర పిసిసి (ఐ) అధ్యక్షుడు శ్రీ దాస్‌మున్షీని వివరణ కోరగలనని పార్టీ పిఎసి శ్రీ సుప్రతా ముఖర్జీ అన్నాడు.

అసెంబ్లీలో ఈనెల 30వ తేదీన గూర్ఖాలాండ్ ఉద్యమం జాతి వ్యతిరేకమైందని కాంగ్రెస్ (ఐ) సభ్యులు తీర్మానం ప్రవేశపెట్టవలసి వుండగా యిప్పటివరకూ లెజిస్లేచర్ పార్టీ ఈ విషయంలో తన వైఖరిని యిదమిద్దంగా నిర్ణయించుకోలేదు. లెజిస్లేచర్ పార్టీ సమావేశం గూర్ఖా ఉద్యమంపై ఎలాంటి తీర్మానం ఆమోదించకుండానే ముగిసింది.

తుది నిర్ణయం తీసుకునే ముందు రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని, అది అసెంబ్లీకి సమర్పించే పత్రాలను పరిశీలించవలసి వుందని సమావేశం ముగిశాక సిఎల్‌పి నాయకుడు శ్రీ అబ్దుల్ సత్తార్ పత్రికల వారితో అన్నాడు. అసెంబ్లీలో తీర్మానం ప్రవేశ పెట్టడానికి ఒక రోజు ముందు మళ్లీ సిఎల్‌పి సమావేశమవుతుందన్నాడు.

డార్జిలింగ్‌లో సైన్యం గస్తీ

పర్వత ప్రాంతంలోని మూడు సబ్ డివిజన్లలో పరిస్థితి ప్రశాంతంగానే వున్నా గూర్ఖానేషనల్ లిబరేషన్ ఫ్రంట్, సిపిఎం కార్యకర్తల మధ్య పరికొత్త ఘర్షణలు జరగకపోయినా డార్జిలింగ్ పట్టణంలో ఈ ఉదయం సైనికులు గస్తీ తిరిగారు. ఇరు వర్గాల పాయుధ ఘర్షణలో ఒక మహిళ మృతి కారణంగా మూడు పర్వత ప్రాంతాలలో నేటికి మూడవరోజున కూడా బంద్ జరిగింది గురువారం నాడు విమర్శించుకోనున్నట్లు గోడలకు అంటించిన పోస్టర్లలో ఉటంకించాడు.

స్వగ్రామంలో రాష్ట్రపతి

సంధ్వాన్ (పంజాబ్), సెప్టెంబర్ 24: రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ నేటి ఉదయం తమ స్వగ్రామం సంధ్వాన్‌ను సందర్శించాడు. తన అన్న సర్దార్ ఠాగిర్ సింగ్‌ను చూడేందుకు ఆయన ఈ గ్రామం వచ్చాడు.

భటిండా నుండి రాష్ట్రపతి విమానంలో వచ్చిన హెలికాప్టర్‌లో సంధ్వాన్ వెళ్ళాడు.

గ్రామం అంతా రాష్ట్రపతి తిరిగి ప్రజలను, స్నేహితులను కలుసుకున్నాడు. శ్రీ జైల్ సింగ్ తన అన్నను కలుసుకుని 20 నిమిషాలు గడిపాడు. ఆయన ఆరోగ్యమును గురించి అడిగితెలుసుకున్నాడు, చికిత్సార్థం ఢిల్లీకిరావలసిందిగా కోరాడు.

గ్రామంలో రోడ్లకు ఇరువైపుల జనం చేరి రాష్ట్రపతికి స్వాగతం పలికారు.

వికలాంగులకు శాశ్వత ఉపాధి: రు 2 కోట్ల పథకాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబరు 24 :

వికలాంగులకు జిల్లాలో కుటీర పరిశ్రమలను నెలకొల్పడం ద్వారా శాశ్వత ఉపాధి కల్పించేందుకు రు. 2.20 కోట్లు వ్యయం కాగలపథకాలను ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సహకార సంస్థ రూపొందించింది.

ఈ పథకాలను ప్రభుత్వ మంజూరుకు పంపినట్లు రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ అధ్యక్షుడు శ్రీ వి. సాయిబాబు తెలిపాడు.

గ్రామీణ ప్రాంతాలలో వికలాంగులను గుర్తించి వారికి సహాయ పడేందుకు సంస్థ కొత్తపథకాన్ని చేపట్టింది. ఈ పథకం క్రింద ప్రతి జిల్లాలో ప్రోగామ్ ఆఫీసర్లను నియమిస్తారు. గ్రామ ప్రాంతాలలోని వికలాంగులను ఉపాధ్యాయులు గుర్తించి ప్రోగామ్ అధికార్లకు తెలియ చేయాలి. ఈ పని చేసే నందుకు ఒక్కొక్క వికలాంగులకి రూపాయివంతున ఉపాధ్యాయునికి ప్రతిఫలం చెల్లించబడుతుంది.

వికలాంగులకు రాలిపర్స్ వంటి సౌకర్యాలు కల్పించడంలో బాటు, విద్యాభ్యాసం చేయగోరే వారికి హాస్టల్ సౌకర్యం సంస్థ కల్పిస్తుంది. పెద్ద వారైన వికలాంగులకు అర్హతలను బట్టి సంస్థ రు. 8 వేలు రుణ సౌకర్యం కల్పించి వారికి వివిధ రంగాలలో శిక్షణ, వ్యాపారం చేసే పద్ధతులు కల్పిస్తుంది.

ఈ పథకానికి రు. 7 లక్షలు కేటాయించినట్లు శ్రీ సాయిబాబు ఆంధ్రపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ చెప్పాడు.

అందులకు, వికలాంగులకు కంప్యూటర్ కోర్సులను ప్రవేశపెట్టాలనుకొంటున్నామని అయన చెప్పాడు. హైదరాబాదు, విశాఖపట్టణాలలోని సంస్థకు చెందిన ఉత్పత్తి—శిక్షణా కేంద్రాలలో ప్రయోగాత్మకంగా కంప్యూటర్ కోర్సులను ప్రారంభించాలను కొంటున్నామనీ, భారతీయ కంప్యూటర్, హిందుస్తాన్ కంప్యూటర్ నిర్మాణ సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నామని అయన చెప్పాడు.

డెహరాడూన్‌లో గల ఆంధ్రుల జాతీయసంస్థ ప్రాంతీయ శిక్షణా కేంద్రాన్ని కేంద్ర ప్రభుత్వం దక్షిణ ప్రాంతంలో నెలకొల్పనున్నదనీ, దానిని హైదరాబాదులో స్థాపించవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు కేంద్రానికి విజ్ఞాపనినట్లు శ్రీ సాయిబాబు చెప్పాడు. ఈ కేంద్ర స్థాపనపై వంద ఎకరాల స్థలం ఇచ్చేందుకు గూడా ముఖ్యమంత్రి సంసిద్ధతను వ్యక్తం చేశారని ఆయన చెప్పాడు.

మినీ యూనివర్సిటీగా ఉండే ఈ కేంద్రంలో బైట్ ఇంజనీరింగ్, డిజైనింగ్ సైకిల్ పిట్టింగ్, అందులకు టైనోగ్రఫీలో శిక్షణ, ఆర్మేచ్ పాఠశాల, బ్లైయిరీ ప్రెస్ వంటివి ఏర్పాటు చేయబడతాయి.

ఆంధ్రప్రదేశ్‌లో అందులు అధికంగా ఉన్నందున, దక్షిణాది రాష్ట్రాలకు ఇది అనుకూలమైన ప్రదేశంగనుక ఈ ప్రాంతీయ కేంద్రాన్ని హైదరాబాదులోనే నెలకొల్పాలని ఆంధ్రప్రదేశ్ అందుల సమాఖ్య గూడా ఇటీవల కేంద్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి రాజేంద్ర కుమారి బాజ్‌పేయికి ఒక వినతిపత్రాన్ని సమర్పించాడు.

గ్రామ ప్రాంతాలలోని వికలాంగులకు ముట్లు తయారీలో శిక్షణ విచ్చేందుకు కడపలో 9 ఎకరాల స్థలంలో రు 20 లక్షల వ్యయంలో ఒక శిక్షణా సంస్థను ప్రారంభించి లోతున్నట్లు శ్రీ సాయిబాబు తెలియ జేశాడు.

వరంగల్ జిల్లా నర్సంపేటలో తమ సంస్థ అక్టోబర్ 2వ తేదీన మూగ బధిర పాఠశాలను ప్రారంభిస్తోందన్నారు. అదే రోజున వరంగల్ ఎం. జి. ఎం. అనుపత్రిలో వికిడి యంత్రాల కేంద్రాన్ని ప్రారంభిస్తామన్నారు.

సంస్థకు చెందిన శిక్షణ ఉత్పత్తి కేంద్రాలో రోజు వారీ జీతాలపై పని చేస్తూ ఏదాది పూర్తి చేసిన సిబ్బందికి నిర్ణీత వేతనాన్ని ఇవ్వాలని డైరెక్టర్ బోర్డు సమావేశం నిర్ణయించింది. నిర్ణీత వేతనం పొందే ఉద్యోగులను సీనియారిటీనిబట్టి దశల వారీగా వారి సర్వీసులను క్రమబద్ధం చేస్తామని ఆయన చెప్పాడు. ఈ నిర్ణయం వల్ల దాదాపు 400 మంది ప్రయోజనం పొందగలరు. సాలీనా సంస్థకు అదనంగా రు. 40 వేలు ఖర్చు అవుతాయి.

మరణాలు లేని పోలీసు స్టేషన్లకు అవార్డులు ప్రకటిస్తే అక్కడి పరిస్థితులు బాగుపడతాయి!

పురుషుల హాకీ: తాయ్‌లాండ్‌పై భారత్ గెలుపు

సియోల్, సెప్టెంబరు 24 :

పురుషుల హాకీ పోటీలలో, నేడు గ్రూప్ ఎలో జరిగిన ప్రిలిమినరీ పోటీలో భారత్ జట్టు, థాయిలాండ్ జట్టుపై 11-0 గోలుల తేడాతో ఘనవిజయం సాధించింది. అడిన మూడు పోటీలలో రెండు గెలిచి, ఒకటి డ్రా అయినందున భారత జట్టు 5 పాయింట్లతో గ్రూప్ ఎలో అగ్రస్థానంలో వుంది. భారత జట్టులోని షాహిద్ ఏడు గోలులు చేశాడు.

ఎన్ ఆర్ పర్యటన కార్యక్రమం మార్పు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబర్ 24 :

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు పర్యటనలో కొంత మార్పు జరిగింది. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలలో పర్యటించి ఈనెల 25వ తేదీ సాయంత్రానికి రాజధానికి చేరుకోవలసిన ముఖ్యమంత్రి బుధవారం రాత్రి ఏలూరులో బసచేస్తాడు.

ఈరోజు రాత్రి ముఖ్యమంత్రి పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో బసచేస్తారు. గురువారం ఉదయం పాలకొల్లు, నర్సాపురంలో పర్యటించి 11.30 గంటలకు భీమవరం చేరుకుని అక్కడ అధికారులు, అనధికారులతో వరద పరిస్థితిని గూర్చి చర్చిస్తారు. అనంతరం ఉండి మీదుగా సాయంత్రం 3 గంటలకు ఏలూరు వచ్చి వరద సహాయ కార్యక్రమాల సమీక్ష సమావేశంలో పాల్గొని, రాత్రి 7గంటలకు ఏలూరు బయలుదేరి కృష్ణా జిల్లాకు చేరుకొంటాడు.

కృష్ణా నదిలో ఇద్దరు యువకుల గల్లంతు

విజయవాడ, సెప్టెంబరు 24 :

కృష్ణా నదిలో 17, 18 సంవత్సరాల యువకులిద్దరు బుధవారం నాడు మునిగి పోయారు.

నలుగురు యువకులు, కొందరు యువతులు విహారార్థం బయలుదేరి కనకదుర్గ వారధి వెంట ఇసుక తిన్నెలమీద వదార్లు ప్రారంభించారు. వారిలో బి. పూర్ణచంద్రరావు నదీ ప్రవాహంలో వెనక్కు పడుతున్న కనిపించకుండా పోయారు. అతడిని రక్షిద్దామని నదిలోకి దిగిన పి. దామోదరరావుకూడా తానిపించకుండా పోయాడు.

ఈ సంఘటన ఉదయం జరిగింది. సాయంత్రం వరకూ గాలించినా వారి జాడ తెలియ లేదు.

ఆలయంలో చోరీ

నెల్లూరు, సెప్టెంబరు 24

చిత్రగుంటలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి నగల దొంగతనం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం గుర్తుతెలియని కొందరు వ్యక్తులు నిన్న ఆలయం తలుపులు బద్దలు కొట్టిలోనికి ప్రవేశించారు. రు. 1400 విలువ చేసే బంగారు, వెండి నగలు దొంగిలించి పారిపోయారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

లండన్, సెప్టెంబర్ 24 :

జమ్మూకాశ్మీర్ విమోచన ప్రంట్ నాయకుడు అమానుల్లా ఖాన్‌ను లండన్ పోలీసులు శనివారం సాయంత్రం మళ్ళీ అరెస్టు చేశారు.

హిందీని బలవంతంగా రుద్దబోము : ప్రధాని హామీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:

హిందీయేతర రాష్ట్రాల ప్రజలపై వారి అభిమతానికి వ్యతిరేకంగా హిందీని బలవంతంగా రుద్దే ప్రశ్నే లేదని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి బుధవారం నాడు తమిళ నాడు కాంగ్రెస్ (ఐ) ఎంపీలకు హామీ యిచ్చారు. పండిత జవహర్‌లాల్ నెహ్రూ శ్రీమతి ఇందిరా గాంధీ హిందీ మాతృభాషకాని ప్రజలకు యిచ్చిన హామీలకు తాను బద్ధుతంగా కట్టుబడి వుంటానని ఆయన స్పష్టం చేశారు. భాష విషయంలో యిప్పటివరకు కొనసాగుతున్న విధానంలో ఎలాంటి మార్పులు చేసే ఉద్దేశం లేదని ఆయన నిర్ద్వంద్వంగా ప్రకటించారు.

హిందీ వాదకం విషయంలో తమ రాష్ట్రంలో నెలకొన్న భయాందోళనకర పరిస్థితి గురించి తమిళనాడు కాంగ్రెసు ఎం. పీ లు ప్రధానికి వివరించినప్పుడు ఆయన ఈహామీయిచ్చారు. హిందీ భాషా పక్షాల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం జారీచేసిన ప్రకటన తమిళనాడు ప్రజల మనోభావాలను కలచివేసిందని వారు ప్రధానికి వివరించారు. ఈదృష్ట్యా హిందీ వాదకం విషయంలో వారు ప్రధానిహామీ యివ్వాలని కోరారు.

ప్రధాని స్పష్టీకరణ, అచ్చితమైన హామీ దృష్ట్యా హిందీ వ్యతిరేక ఆందోళనను విరమించుకోవాలని కాంగ్రెస్ (ఐ) ఎంపీలు తమిళనాడు ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ప్రధానిని కలుసుకున్న ఎంపీల ప్రతినిధి బృందంలో శ్రీయుతులు జి. కె. మూపనార్, ఎం. అడుణాచలం, ఎస్. వెంగర వడివేలు, కె. రామమూర్తి, రంగరాజన్ కుమార్ మంగళం లున్నారు.

మాజీ కేంద్రమంత్రి హెచ్చరిక

ముస్లిం మహిళల రక్షణ బిల్లును బాహాటంగా వ్యతిరేకించనందుకు తనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలంటూ నలుగురు కాంగ్రెస్ (ఐ) ఎంపీలు విడుదల చేసిన ప్రకటనలోని ప్రమాదకర ధోరణి గురించి మాజీ కేంద్ర మంత్రి శ్రీ ఆరిఫ్ మహమ్మద్ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీని హెచ్చరించాడు. కాంగ్రెస్ ఎంపీల ప్రకటన మితాల పరంగా పార్లమెంటు ధోరణిని రెచ్చగొట్టే విధంగా వుందని, సెక్యూలరిజానికి కట్టుబడిన కాంగ్రెస్ వాదులు కూడా ఈ మత విభజనకు అతీతంగా మసలుకోలేక పోతున్నారని శ్రీ ఆరిఫ్ ప్రధానికి రాసిన లేఖలో వివరించాడు.

ముస్లిం మహిళల బిల్లుపై చర్చా సందర్భంగా మతోన్మాదం, సనాతన వాదాలకు గతిబిల్లు శ్రీరామంటిగా తోచ్చాడు తుందని పలువురు పెలిబుచ్చిన సందేహాలను ఎంపీల ప్రకటన అర్థం ఎదులోందని శ్రీ ఆరిఫ్ వ్యాఖ్యానించాడు. ఈబిల్లు విషయంలో తలెత్తిన భేదాభిప్రాయాల వల్లనే శ్రీ ఆరిఫ్ మంత్రి పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

కాంగ్రెస్ పార్టీ నుంచి తనను వెలివేస్తే తాను విశ్వ ప్రయత్నంలో ఆంగీకరిస్తానని ఆయన అన్నాడు. అయితే తాను రాజీయాలనుంచి విరమించుకోదలచినట్లు శ్రీ ఆరిఫ్ తెలిపాడు.

ప్రధానికి లేఖ

మద్రాసు, సెప్టెంబరు 24 :

హిందీ వాదకంపై కేంద్రం ఇటీవల ఒక సర్క్యులర్ జారీ చేయడంలో తలెత్తిన సమస్యలను తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీతో ప్రస్తావించవచ్చును.

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ వి. ఆర్. నెడుంచెళియన్ ఈ సర్క్యులర్‌ను ఆ వెంటనే ఉపసంహరించాలని కోరుతూ ప్రధానికి ఉత్తరం వ్రాశారు.

అమెరికాలో హార్ట్ మీర్‌లో ఉన్న ముఖ్య మంత్రికి తాను పరిస్థితిని గురించి వివరించామని, సెప్టెంబరు 25 ప్రాంతంలో శ్రీ రామచంద్రన్ తిరిగి మద్రాసు వస్తున్నప్పుడు ఢిల్లీ మీదుగా వస్తే ప్రధాని ఆయన కలుసు కోవచ్చునని శ్రీ నెడుంచెళియన్ విలేకరులకు చెప్పాడు.

"మాస్టర్ కొంటేనే సిలిండర్" భారత్ గ్యాస్ కంపెనీ షరతు

హైదరాబాదు, సెప్టెంబరు 24 :

ఈరోజుల్లో పెళ్లికుదిరి, పరవతి ఉంటే గానికొన్ని బట్టలు కొన్నిపనులుచుట్టగా జరగవు. అలాంటిపరవతి పలుకుబడులు ఎన్నో ఉన్నా మా వద్ద 'సిలిండర్'తో బాటు 'స్టవ్' కొంటేకాని సిలిండరు ఇవ్వమంటున్నాడు అల్వాల్‌లోని భారత్‌గ్యాస్ కంపెనీవాడు.

చిత్రమేమిటంటే బయటిస్టవ్ ధరకన్నా పిరిదర్శ రు. 250 అధికంగా ఉంటుంది. పోనీలే అలాగే పీరిదర్శ కొందామని విశ్వయించుకొన్నా అందరికీ సాధ్యపడదు గదా! ఇంత పెద్ద మొత్తంలో చెల్లించాలంటే ? అని కొందరి ఆవేదన.

తిరుమలగిరి నివాసి అయిన శ్రీ ఎం. శంకర్‌రావు, మూడు రెండు సంవత్సరాల క్రితం ఈ కంపెనీలో సిలిండరుకై పేరు నమోదు చేయించుకొన్నారు. కాని ఇప్పటివరకు అరవికి గ్యాస్ సిలిండర్ అప్పగించలేదంటే కారణం ఇతను 'స్టవ్'వి బయట కొనడం చేయడమే.

"సిలిండరుతో బాటు స్టవ్ కొంటే వెంటనే ఇచ్చేస్తాం. లేదో ఇలాగే 'వెయిటింగ్ లిస్టు' లో ఉండాల్సిందే మరి "అంటున్నారు" ఆ కంపెనీ వాడు.

శంకర్‌రావు బుక్‌చేయించిన నెం. 74171 కాగా అపెయింటింగ్ లిస్టు నెం. 0170 ఉన్నా రెండు సంవత్సరాలుగా అతను ఈ సెంబర్ మరుకు లేదా! ఇది అర్థంకాని ప్రశ్న.

ఏమైనా అతని ఆవేదనకు ఆ కంపెనీ అధికారులు ఇప్పటికైనా అర్థం చేసుకొని సిలిండర్ ఇచ్చే ఏర్పాట్లు చేస్తారో, లేదో.. చూడాలి మరి...

విద్యావంతులైన డిటోనేటర్ల ముఠా అరెస్ట్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
గుంటూరు, సెప్టెంబరు 24

పేలుడు పదార్థాలు డిటోనేటర్లదొంగిలిస్తున్న 9మంది సభ్యులు గల బందిపోటు దొంగల ముఠాను గురజాల పోలీసులు అరెస్టు చేసినట్లు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఆర్.పి. సింగ్ తెలిపాడు

18-30 ఏండ్ల మధ్య వయస్సుగల ఈ ముఠా సభ్యులు బాగా చదువుకున్నవారని. నల్గొండ కరీంనగర్, వరంగల్, మెదక్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన వారని, దొంగతనాలు నాలుగు నెలలుగా మాత్రమే దాచేపల్లి, ప్రాంతాలలో డిటోనేటర్లు దొంగిలిస్తున్నారని అయన చెప్పాడు.

మాచర్ల, సీతానగరం సిమెంట్ ఫాక్టరీలవద్ద బండిపోటు దొంగతనాలుచేశారని. దాచేపల్లి దుర్గా సిమెంటు ఫాక్టరీ వద్ద దొంగతనం ప్రయత్నం చేస్తుండగా ఫాక్టరీ సెక్యూరిటీ సిబ్బంది సహకారంతో దాచేపల్లి పోలీసులు అరెస్టు చేశారని అయన చెప్పాడు.

ఎస్. పి. కథనం ప్రకారం మంగళవారం తెల్లవారుజామున దాచేపల్లికి చెందిన సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద కొందరు వ్యక్తులు పెదకాపిజిల్లా నిడ్డిపేట గ్రామానికి చెందిన జీవులో అనుమానాస్పద పరిస్థితిలో తిరుగుతుండగా సెక్యూరిటీ అధికారులు తెలువడంతో గురజాల సి. ఐ. దాచేపల్లి ఎస్. ఐ. తో. సిబ్బందితో వెళ్లి రోడ్డుకు అడ్డంగా లారీ నిలిపిట్టి వస్తున్న 9మంది సభ్యులు గల బందిపోటు జీవును ఆపి అందులో వున్నవారిని అరెస్టు చేశారు.

ఆ ముఠాలో ఒకరు పోలీసు సబ్-ఇన్స్పెక్టరు వేషంలో మరొకరు కానిస్టేబుల్ వేషంతో వున్నారు.

ఈ ముఠాలో బిహార్ జిల్లా: వర్జనం పల్లి గ్రామానికి చెందిన భీమారెడ్డి కృష్ణారెడ్డి (30) నాయకుడు అతను 1976లో హైదరాబాద్‌లో బి. ఎ. పూర్తిచేసి పలు ఉద్యోగాలలో చేరి చివరకు ఒక బోర్‌వెల్ కంట్రాక్టరు వద్ద ఉద్యోగం చేస్తుండగా. గొట్టపుబావుల త్రవ్వకానికి డిటోనేటర్లు ఉపయోగించడాన్ని తెలుసుకున్నాడు.

డబ్బుఆశతో కొందరు వ్యక్తులను చేర్చుకొని, బండిపోటు ముఠాను తయారు చేసి మాచర్ల ప్రాంతంలో బందిపోటు దొంగతనాల ద్వారా డిటోనేటర్లను సేకరించి హైదరాబాద్‌లో ఎక్కువ ధరకు అమ్ముతుండేవాడు ముఠాలోని యితర సభ్యులు నల్గొండజిల్లా, ఉరవపల్లి గ్రామానికి చెందిన సప్పిడి దేవేంద్రరెడ్డి (32) సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద కొందరు వ్యక్తులు పెదకాపిజిల్లా నిడ్డిపేట గ్రామానికి చెందిన జీవులో అనుమానాస్పద పరిస్థితిలో తిరుగుతుండగా సెక్యూరిటీ అధికారులు తెలువడంతో గురజాల సి. ఐ. దాచేపల్లి ఎస్. ఐ. తో. సిబ్బందితో వెళ్లి రోడ్డుకు అడ్డంగా లారీ నిలిపిట్టి వస్తున్నవారిని అరెస్టు చేశారు.

ఆ ముఠాలో ఒకరు పోలీసు సబ్-ఇన్స్పెక్టరు వేషంలో మరొకరు కానిస్టేబుల్ వేషంతో వున్నారు.

ఈ ముఠాలో బిహార్ జిల్లా: వర్జనం పల్లి గ్రామానికి చెందిన భీమారెడ్డి కృష్ణారెడ్డి (30) నాయకుడు అతను 1976లో హైదరాబాద్‌లో బి. ఎ. పూర్తిచేసి పలు ఉద్యోగాలలో చేరి చివరకు ఒక బోర్‌వెల్ కంట్రాక్టరు వద్ద ఉద్యోగం చేస్తుండగా. గొట్టపుబావుల త్రవ్వకానికి డిటోనేటర్లు ఉపయోగించడాన్ని తెలుసుకున్నాడు.

డబ్బుఆశతో కొందరు వ్యక్తులను చేర్చుకొని, బండిపోటు ముఠాను తయారు చేసి మాచర్ల ప్రాంతంలో బందిపోటు దొంగతనాల ద్వారా డిటోనేటర్లను సేకరించి హైదరాబాద్‌లో ఎక్కువ ధరకు అమ్ముతుండేవాడు ముఠాలోని యితర సభ్యులు నల్గొండజిల్లా, ఉరవపల్లి గ్రామానికి చెందిన సప్పిడి దేవేంద్రరెడ్డి (32) సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద కొందరు వ్యక్తులు పెదకాపిజిల్లా నిడ్డిపేట గ్రామానికి చెందిన జీవులో అనుమానాస్పద పరిస్థితిలో తిరుగుతు

ప్రొద్దుటూరు పురపాలక సంఘము

టెండరు నోటీసు

ఈ క్రింద తెల్పిన వస్తువులు సరఫరా చేయుటకు మరియు, యూనిఫారమ్ కుట్టుటకు సీలు వేసిన టెండర్లు కోరి. 16-10-86 సాయంత్రం 4 గం.ల వరకు పురపాలక సంఘ కమీషనరు వారిచే స్వీకరింపబడును. పదరు టెండరు అదే రోజు సా. 4.30 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు షెడ్యూలు ఖరీదు రూ. 14-10-86 లోపల పురపాలక కార్యాలయంలో చెల్లించి షెడ్యూలు పొందవచ్చును. టెండరు ధరావత్తు మొత్తము ది. 15-10-86 లోపల పురపాలక కార్యాలయంలో చెల్లించి రశీదు టెండరుకు జతపరచవలెను.

వ. సంఖ్య	సరఫరా వివరము	అంచనా మొత్తం రు.	టెండరు షెడ్యూలు ఖరీదు రు.	టెండరు ధరావత్తు మొత్తం రు.
1)	నెయ్యి కంపెనీ తయారీ. కాకి బ్రిడ్లు. మరియు మ్యాటీపౌండు వాస్యర గల గుడ్డ సరఫరా చేయుటకు.	30,000-00	10-00	900-00
2)	నిక్కర్లు, చట్టు, ప్యాంట్లు రనికలు మొదలగు యూనిఫారములు కుట్టుటకు.	9,000-00	5-00	270-00

(సం) బి. రామన్న
కమీషనరు

సి.పి.డబ్ల్యుడి బొంబాయి

హైదరాబాద్. పి.పి. బండ్లగూడా జి.ఎస్.ఐ. నగర్ వద్ద చెట్లు మరియు పొదలు నాటుటకుగాను (1వ దశ) అంగీకరించబడిన మరియు అర్హులైన కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన ఐటం రేటు టెండర్లు 29-9-86నాడు మ. 3 గం.ల వరకు డి డివ్యూటీ డైరెక్టర్ అప్ హార్టికల్చర్, హార్టికల్చర్ డిపార్టుమెంట్ డివిజన్ నం. II సి. పి. డబ్ల్యుడి., 2వ అంతస్తు, బ్లాకు నెం.29, ఎన్.ఎం.ప్లాట్, అంటాప్‌హిల్, పోస్టుఆఫీసు బొంబాయి-37 వారిచే కోరబడుచున్నవి. అంచనా ఖరీదు రు. 83,491

నిబంధనలు & టెండరు ఫారంలు యీ కార్యాలయం నుండి మరియు అసిస్టెంటు డైరెక్టర్ అప్ హార్టికల్చర్ హార్టికల్చర్ డెవలప్‌మెంట్ సబ్-డివిజన్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ వారి కార్యాలయమునుండి రు.30(తిరిగి ఇవ్వబడదు) వంతున చెల్లించి రిజిస్ట్రేషన్ సర్టిఫికేటు, చెల్లింపులో గల ఐ.టి.సి. మరియు చేసి వున్న పని సర్టిఫికేటు వంటి ఒరిజినల్ డాక్యుమెంట్లు దాఖలుపర్చి 27-9-86 నాటివరకు పొందవచ్చును.

davp 635 (725)86

కలెక్టర్, హైదరాబాద్

మెమో నెం. D3/6580/84 తేది: 1-10-84

ఫారం నెం. 5

మగ్దూం మార్గ్, హిమాయత్‌నగర్ వద్ద రోడ్డును వెడల్పుచేయు ప్రణాళిక కార్యానికి యీ క్రింది చూపిన 67.00 చ.గజములు విస్తీర్ణం గం లేదా కొంచెం ఎక్కువగాని, లేదా తక్కువగల భూమి అవసరమై వున్నదని భూసేకరణ చట్టంలోని 6వ సెక్షన్ క్రింద, రెవెన్యూ డిపార్టుమెంటు యొక్క జి.ఓ.ఎం.ఎస్ నం. 713 తేది 30-4-82 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని జిల్లా కలెక్టర్ హైద్రాబాద్ యందుమూలంగా ప్రకటించుచున్నారు. పదరు చట్టంలోని 3 మరియు 7 సెక్షన్ల క్రింద ఆదనపు ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు భూసేకరణ అధికారి మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాదు వారిని కలెక్టరు యొక్క విధులను నిర్వర్తించుటకు మరియు సదరుభూమిని సేకరించుటకు ఉత్తర్వులు తీసుకోవలసిందిగా ఆదేశింపబడ్డారు.

పదరు చట్టంలోని 9 (1) సెక్షన్‌లో తెలిపిన నోటీసును జారీచేసిన తేదీ తర్వాత 15 రోజుల గడువు ముగిసిన తర్వాత సదరు భూమిని స్వాధీనము చేసుకోవలసిందిగా చట్టంలోని 17వ సెక్షన్ యొక్క సబ్-సెక్షన్ (1) కింద హైదరాబాద్ జిల్లా కలెక్టర్ గారు నుదిష్టున్నారు.

భూమి యొక్క ప్లాను అదనపు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ, (మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైద్రాబాదు, హైదరాబాదు, కార్యాలయం నందు ఉంచబడింది. అసీమ వేళలో ఎప్పుడైనను తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా	తాలూకా	గ్రామం	భూమి వివరణమెట్ట లేదా మాగాణి, ఇనాం పోరంబోకు, సర్వే నెం. లేదా సబ్‌డివిజన్ నెంబర్	అసలు యజమాని లేదా అనుభవదారుని పేరు.	తీసుకొనవున్న కుమారు విస్తీర్ణం జంజరు లేదా సాగుభూమి
1	2	3	4	5	6
హైద్రాబాద్	ముషీరాబాద్	గగన్ మహల్	హిమాయత్‌నగర్ వద్ద గల పి. నెం. 3-6-235 నందలి కాళీస్థలం (T.S No.18/2 వార్డు నం. 60, బ్లాకు నెం. 8)	(1) వి.జె. రెడ్డి సబ్ డివిజన్ స్టేట్‌మెంటులో కాలం నెం. 5 నందు 'అబాది జి. మహల్''గా చూపబడింది. మరియు కాలం నెం. 20లో జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి గుడ్డం రాజేశ్వర్ రెడ్డిగా చూపబడింది.	603 చ. అడుగులు లేదా 67.00 చ. గజములు

(సం) కలెక్టర్,
హైదరాబాదు జిల్లా.

అడిషనల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్
ఎల్ ఏ యూనిట్ II (ఎం పి హెచ్)
తెలుగు సమాచారం Ro. No, 3080/Adl/C2/86

1923 చట్టం XXXVIII ద్వారా సవరించబడిన విధంగా వుండే 1894 చట్టం 1 యొక్క సెక్షన్ 4 క్రింద జారీ చేయబడిన నోటిఫికేషన్

ఫారం 2-ఎ

మెమో నెం. D3/6580/84 తేది: 1-10-84

ఈ దిగువ షెడ్యూలులో నిర్దేశించిన భూమి హైదరాబాదు జిల్లా, ముషీరాబాద్ మండలం, గగన్‌మహల్ గ్రామంలోని భూమి ప్రజాహిత కార్యాలకు అనగా మగ్దూం మార్గ్, హిమాయత్ నగర్ వద్ద రోడ్డును వెడల్పు చేయుటకు అవసరమై ఉన్నదని రెవెన్యూ డిపార్టుమెంటు జి.ఓ.ఎం.ఎస్ నం. 713 తేదీ 30-4-82 క్రింద నిగల ప్రభుత్వ అధికారాలను వినియోగిస్తూ హైదరాబాదు జిల్లా కలెక్టర్ భావించినందువల్ల 1923 యొక్క XXXVIII భూసేకరణ సవరణ చట్టంద్వారా సవరించబడిన 1894 భూసేకరణ చట్టం (1) యొక్క 4(1) సెక్షన్‌లోని నిబంధనల మేరకు యీ విషయంలో యిందుకు సంబంధించినవ్యక్తులందరికి ఎడతెగ కమిత్తం ఇందుమూలకంగా నోటీసులు జారీ చేయడమైనది. సదరు చట్టంలోని 4వ నిబంధన (2) సెక్షన్ ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించు కొనడానికి అదనపు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ (మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు) హైదరాబాదు గారిని, ఆయన స్థానంలో మరియు వారి వారసులు సదరు జిల్లా కలెక్టర్ ఇందు మూలంగా అధికారమిచ్చి వున్నారు. అదే చట్టంలోని సెక్షన్ 5-ఎ క్రింద కలెక్టర్ నిర్వహించవలసిన విచారణలను నిర్వర్తించుటకు అదే చట్టంలోని సెక్షన్ 3(సి) క్రింద జిల్లా కలెక్టర్ అడిషనల్ డిప్యూటీ కలెక్టర్, ఎల్.ఏ.ఎం.సి.హెచ్, వారిని నియమిస్తూ. అధికారమినున్నారు. ఆ చట్టంలోని 17 సెక్షన్ 4 సబ్ సెక్షన్ క్రింద యీ కేసు యొక్క అవసరతను దృష్టిలోవుంచుకొని సదరు జిల్లా కలెక్టరు చట్టంలోని 5(ఎ) నిబంధనలు యీ కేసు విషయంలో వర్తించబడవని ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా	తాలూకా	గ్రామం	భూమి వివరణమెట్ట లేదా మాగాణి, ఇనాం పోరంబోకు, సర్వే నెం. లేదా సబ్‌డివిజన్ నెంబర్	అసలు యజమాని లేదా అనుభవదారుని పేరు	తీసుకొనవున్న కుమారు విస్తీర్ణం జంజరు లేదా సాగుభూమి
1	2	3	4	5	6
హైద్రాబాద్	ముషీరాబాద్	గగన్ మహల్	హిమాయత్‌నగర్ వద్ద గల పి. నెం. 3-6-235 నందలి కాళీస్థలం (టి.ఎస్.నెం. 18/2 వార్డు నెం. 60 బ్లాక్ నెం. 8)	(1) వి.జె. రెడ్డి సబ్ డివిజన్ స్టేట్‌మెంటులో కాలం నెం. 5 నందు 'అబాది జి. మహల్''గా చూపబడింది. మరియు కాలం నెం. 20లో జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి గుడ్డం రాజేశ్వర్ రెడ్డిగా చూపబడింది.	603 చ. అడుగులు లేదా 67.00 చ. గజములు

(సం) కలెక్టర్
హైద్రాబాదు జిల్లా

అడిషనల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్
ఎల్ ఏ యూనిట్ II (ఎం పి హెచ్)
తెలుగు సమాచారం Ro. No. 3080/Adl/C2/86

పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారాగ్నికి ఆజ్యంపోసినప్రధాని వ్యాఖ్యలు

కలకత్తా, సెప్టెంబరు 24 :

ప్రధానమంత్రి పశ్చిమబెంగాల్ పర్యటన సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు పరస్పరం విమర్శలు చేసుకోవడంతో, రానున్న విధానసభ ఎన్నికలకు సంబంధించిన ప్రచారం ఇప్పటినుంచే వేడెక్కడం మొదలయింది.

పశ్చిమబెంగాల్ ప్రభుత్వ పాలనను ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ, ఎ ఐ సి సి ఉపాధ్యక్షుడు శ్రీ అర్జున్‌సింగ్‌లు ఒక వంక దుయ్యబట్టగా, రాష్ట్రంలోని అధికార పార్టీ నాయకులు వెంటనే ప్రతి విమర్శలతో కాంగ్రెస్ పార్టీపై తిరగబడ్డారు.

రానున్న విధానసభ ఎన్నికలకు సంబంధించి ఇంకా ఏ పార్టీలు తమ అమ్ములపొదిని సవరించుకోలేదు. ఈలోగా రాష్ట్ర పర్యటన సందర్భంగా శ్రీ రాజీవ్ ప్రభృతులు చేసిన వ్యాఖ్యలతో ఎన్నికల ప్రచారం అకస్మాత్తుగా మొదలయినట్లనిపిస్తున్నది.

దేవీసవరాత్రులు అయిపోయిన తర్వాత ప్రచారానికి దిగాలని మార్క్సిస్టు పార్టీ మొదట అనుకున్నది. అయితే ప్రధాని చేసిన వ్యాఖ్యలతో వెంటనే సి పి ఎం పాలిట్‌బ్యూరో హడావిడిగా సమావేశమై ఎన్నికల వ్యూహాన్ని నిర్ధంచేసింది.

ఇక ఆలస్యం చేయకుండా మార్క్సిస్టు పార్టీ నాయకులుకూడా రంగప్రవేశం చేసి ప్రధానిపైనా, ఇతర కాంగ్రెసు (ఐ) నాయకులపైనా విరుచుకు పడ్డారు.

గూర్ఖాలాండ్ ఆందోళనను అణచడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందనే సాకుతో డార్జిలింగ్ వ్యవహారంలో కేంద్రం జోక్యం చేసుకుంటే సహించేది లేదని పార్టీ అధ్యక్షుడు శ్రీ సరోజ ముఖర్జీ హెచ్చరించారు. కేంద్రం బెదిరింపులకు తాము తలఒగ్గేదిగా లేదని ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు కూడా తెలిపారు.

తన రెండేళ్ళ పదవీ కాలంలో శ్రీరాజీవ్ వ్యవహరించిన తీరు చరిత్రలో ఎరుగని వ్యూహరచనలో బాడు విమగ్నమై పిస్తున్నదని శ్రీ ముఖర్జీ చెప్పారు.

కేంద్రం రు 684కోట్ల సహాయాన్ని రాష్ట్రానికి ప్రకటించే సందర్భంలో శ్రీ రాజీవ్ అనుచితవ్యాఖ్యలుచేసారనిఆయన చెబుతూ, "ఆయనిచ్చేది ఎవరిసొమ్ము? ఏటా మేము కేంద్రానికి రు 8 వేలకోట్లు కడతాం. దానిగూర్చేమిటి?" అని ఆయన దుమ్మెత్తిపోశారు.

ఇదిలావుండగా, ఎన్నికల్లో పోటీచేసే పార్టీ అభ్యర్థులజాబితాను అనుకున్నదానికంటే ముందుగానే విడుదల చేస్తామని శ్రీ అర్జున్‌సింగ్ చేసిన ప్రకటన పార్టీ వర్గాల్లో ఇప్పుడున్నంతే గుబులురేకెత్తించింది.

పార్టీలో అంతర్గతంగా అణగి మణిగి ఉన్న వర్గాలు, ముఠాలు, అసంతృప్తి బృందాలు అన్నీ ఇక ఇప్పుడిప్పుడే తమ ప్రతాపాన్ని చూపడం మొదలెడుతున్నాయి. నయానో, భయానో పార్టీ టికెట్లు చేజిక్కించుకోవడానికి ఎవరి వ్యూహరచనలో వారు నిమగ్నమై పోయారు.

అదిలాబాద్ జిల్లాలో కేంద్ర బృందం పర్యటన

అదిలాబాదు, సెప్టెంబర్ 24

గతనెలలో కురిసిన భారీవర్షాలు సేవరదల వల్ల అదిలాబాదుజిల్లాలో జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు కేంద్రీయ వ్యవసాయ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ కె.ఆర్. షా నాయకత్వంలో కేంద్రీయ బృందం జిల్లాలో పర్యటించింది. కాగజ్‌నగర్, పీతానగర్ రెవెన్యూ ప్రాంతాలలో వరదల కారణంగా ఇబ్బడిముబ్బడిగానున్న పంట పొలాలను గంధ్లుపడిరోడ్లను కూలిన వంతెనలను ఈ బృందం పరిశీలించింది.

జిల్లాలో జరిగిన నష్టం అంచనాలు నివేదికను కలెక్టర్ శ్రీ లాల్‌రోజం కేంద్ర బృందానికి అందజేశారు. నష్టాలు ధృవపత్రాలకు తక్షణ సహాయం అందజేస్తామని వరదలేందుకు జిల్లా సమాచారశాఖ చిత్రీకరించి ప్రదర్శన ఏర్పాటు చేసింది.

కేంద్ర బృందం అధికారులు, అసెంబ్లీ శాఖకమిటీసభ్యులు శ్రీ పి.వి.ఆర్.కె ప్రసాద్, కాడులతో చర్చలు జరిపింది. ప్రభుత్వ కేంద్ర జల సంఘం, హైదరాబాద్ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ సైదాబాబు రావు, చెన్నూరు ఎమ్మెల్యే శ్రీ జనార్దన్ హనుమంత రావు గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టరు వరద బాధితులకు తగిన సహాయం శ్రీ కమలేశ్వరరావు జిల్లాలో పర్యటించి అందించాలని విజ్ఞప్తి చేశారు. వరద బాధితులు. (కం)

సి.ఐ. సస్పెన్షన్‌కు నిరసనగా బంద్

షాద్‌నగర్, సెప్టెంబరు 24

మహబూబ్‌నగర్ జిల్లా షాద్‌నగర్‌లో విధాయితీ పడుతైన సి.ఐ. శ్రీఎం.ఆర్.కే రెడ్డిని సస్పెండు చేసినందుకు నిరసనగా సోమవారంనాడు బంద్, రాస్తారోకోకార్యక్రమాలు నిర్వహించినట్లు బాలానగర్ మండల కె.దే. ఉపాధ్యక్షుడు శ్రీఇహసు మంతగౌడ్ తెలిపారు.

షాద్‌నగర్‌లో జూద,వ్యభిచారగృహాల నిర్మూలనకు సమర్థవంతంగా పనిచేసిన సి.ఐ. వికేవలంఇసుకలారీపై కర్యతీసుకున్న కారణంతో రాజకీయ పలుకుబడి ఉపయోగించి సస్పెండు చేయించారని ఆయన ఆరోపించారు.

అందుకు నిరసనగా జరిపిన బంద్, రాస్తారోకో కార్యక్రమాలలోపరూర్‌నగర్, బాలానగర్, కొత్తూరు, కొందుర్గు, నవాబ్‌పేట, కేశంపేట మండలాల కె.దే.కార్యకర్తలు, షాద్‌నగర్ తాలూకా రైతు సంఘం, ముదిరాజ్ సంఘం, గౌడ్ సంఘం, యువజన సంఘం, ఆర్టీసీ కార్మిక సంఘాలు పాల్గొన్నాయని శ్రీ హనుమంతగౌడు తెలిపారు.

జీపుడీకొని యిద్దరి మృతి

షాద్‌నగర్ పట్టణంవద్ద 7వ నంబరు జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జీపు, స్కూటరు ఢీకొని యిద్దరు అక్కడికక్కడే మరణించారు.

హైదరాబాద్ నుండి మహబూబ్‌నగర్ వస్తున్న జీపు అడ్డుగా వచ్చిన దుక్కను తప్పించుకొనబోయి చేసిన ప్రయత్నంలో స్కూటరును ఢీ కొనటంతో ఈ ప్రమాదం సంభవించింది. అయినా ఆగకుండా పోయిన జీపును బాలానగర్ పోలీసులు పట్టుకున్నారని షాద్‌నగర్ ఎస్. ఐ. శ్రీ మల్లిఖార్జున్ చెప్పారు.

ప్రభాదేవి లయన్స్ క్లబ్ వారు నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఉత్తమ ఉపాధ్యాయుడు శ్రీ భావేను సత్కరిస్తున్న కీర్తి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎస్. దేశాయ్. క్లబ్ అధ్యక్షుడు శ్రీ డి. వేంకటేశ్వర్ కూడా చిత్రంలో వున్నారు.

దైవసన్నిధిలో కల్లు దుకాణాలా ?

షాద్‌నగర్‌లో ప్రార్థనా స్థలాలు, పాఠశాలల వద్ద కల్లు, సారాయి దుకాణాలు వుండటం వల్ల బాలా ఇబ్బందిగా వుందని మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ షాద్‌నగర్ తాలూకా అధ్యక్షుడు శ్రీ వజ్యుద్ ముబాస్ అలీ ఒక ప్రకటనలో చెప్పారు.

పరూర్‌నగర్ గ్రామంలో జామా మసీదు వద్ద సారాయి దుకాణం వుంది. అదే గ్రామంలో ఆంజనేయ దేవాలయం పాఠశాలల వద్ద కూడా కల్లు దుకాణం వుందని ఆయన వివరించారు. కల్లు, సారాయి దుకాణాలకు, విద్యాసంస్థలకు దూరంగా ఏర్పాటు చేయాలని శ్రీ అలీ కోరాడు.

కల్లు కల్తీకి శిక్ష

కల్లులో ఒక తీపి పదార్థం కల్తీ చేసినందుకు గాను వరూకీనగర్ మండలంలోని మొగిలి గిద్ద గ్రామానికి చెందిన శ్రీ సైదాం. వెంకటస్వామికు ఆరునెలలు కఠినకారాగార శిక్ష, రు.1000 జరిమానా విధించాడు.

జరిమానా చెల్లించకపోతే మరొక ఆరు నెలలు సాధారణ జైలు అనుభవించాలని షాద్‌నగర్ మెజిస్ట్రేట్ శ్రీ శివకోటి ఆదేశించాడు. నిందితులపై మహబూబ్‌నగర్ ఆహార ఇన్‌స్పెక్టరు కేసు దాఖలు చేశారు. (కం)

తమిళనాడు ప్రజలకు బూటాసింగ్ హామీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24 :

హిందీవాడకం విషయమై కేంద్ర ప్రభుత్వ విధానంలో ఎటువంటి మార్పు లేదని దేశీయాంగశాఖ మంత్రి శ్రీ బూటా సింగ్ స్పష్టం చేశారు.

హిందీవారోత్సవాల సందర్భంగా హిందీవాడకంపై వెలువడిన పద్యుల్యూలర్ రమిళనాడులో వివాదాన్ని రేకెత్తించడం దురదృష్ట కరమని ఆయన అన్నారు.

కేంద్రప్రభుత్వ కార్యాలయాలలో హిందీ వారోత్సవాన్ని పాటించడం ఏటా జరుగుతున్నదేనని, ఈ సందర్భంగా జారీ చేయబడిన మార్గదర్శక సూత్రాలలో నిర్బంధంగా అమలు చేయవలసినదేదీ లేదని ఆయన వివరించారు.

హిందీయేతర ప్రాంతాలవారు ఎంత కాలం కావాలనుకుంటే అంతకాలం ఇంగ్లీషు అధికార భాషగా కొనసాగుతుందని ఆయన తెలిపారు.

ఈ హామీ దృష్ట్యా అంబేద్కర్ వైఖరిని విమర్శించిన మంత్రి తమిళనాడు ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

కొత్త వంటనూనె రియోలా

హైదరాబాదులో సెప్టెంబరు 24 :

నేషనల్ అగ్రో అండ్ ఫుడ్స్ లిమిటెడ్ ఇండనగరాల హోటలు యజమానుల సెమినారును ఏర్పాటు చేసి, తమ ఫ్యాక్టరీ ఉత్పత్తి రియోలా వంటనూనె (తవుడు నుండి తీసిన వంటనూనె)ను పరిచయం చేసి, మార్కెట్టుకు విడుదల చేసింది.

మహబూబ్‌నగర్ జిల్లా కొత్తూరు గ్రామంలోని ఈ ఫ్యాక్టరీలో జపాన్ సాంకేతిక పరిజ్ఞానంతో వంటకు పనికి వచ్చే తవుడునూనెను ఉత్పత్తిచేస్తున్నారు సెమినార్‌లో కంపెనీ డైరెక్టరు శ్రీ పవన్ కైతాన్, జనరల్ మేనేజరు శ్రీ మత్తు కృష్ణ, జాతీయ ఆహారపరిశోధన సంస్థ అసిస్టెంటు డైరెక్టరు డా॥ దుక్కిణి. పరిశోధన సంస్థకు చెందిన డా॥ పరేషా రియోలా వాడకంవల్ల కలిగే లాభాలు వివరించారు.

ఉ॥ 10.00 నుండి 11.30వరకు అసియా క్రీడలలో భారత్-థాయిలాండ్ జట్ల మధ్య జరిగే మహిళా హాకీ పోటీ ప్రత్యక్ష ప్రసారం

మ॥ 3.30 శ్రీనగర్‌లో జరిగే పెడ రేషన్ కప్ ఫుట్‌బాల్ పోటీ సైనల్ ప్రత్యక్ష ప్రసారం

సా॥ 6.30 ప్రకటిత కార్యక్రమం
6.55 బాలల వీణావాద్యం
7.10 ప్రగతిపథం పిలాస్తోంది
7.22 జుటుంబ సంక్షేమం-పాటలు
7.30 వార్తలు
7.45 ప్రకటిత కార్యక్రమం
8.00 అసియాక్రీడోత్సవాలు

జాతీయ కార్యక్రమాలు

8.40 సమాచార్
9.00 శ్రీకాంత్
9.30 ఆంగ్లంలోవార్తలు
9.50 ఇంగ్లీషుక్విజ్
10.20 ఇండియా అన్‌వెయిల్డ్
10.45 జాతీయ సంగీతకార్యక్రమం
-కర్నాటక సంగీతం
11.15 ముఖ్యవార్తలు

సి.ఆర్.పి.ఎఫ్. హైద్రాబాద్

సి.ఆర్.పి.ఎఫ్. గ్రూప్ సెంటర్, సికింద్రాబాద్ సి.ఆర్.పి.ఎఫ్. హైదరాబాదునకు చెందిన రిజిస్ట్రేషన్ నం. USE-5075 గల 4×2 డిజిల్ 3/5 టన్నర్ డాడ్జ్, ఎం.టి. గారేజ్. సి.ఆర్.పి.ఎఫ్. గ్రూప్ సెంటర్ సి.ఆర్.పి.ఎఫ్ హైదరాబాద్ నందు 8-10-86నాడు ఉ. 11 గం.లకు వేలం చేయబడును. ఆసక్తిగల వ్యక్తులు ధరావత్తుసొమ్ము క్రింద రూ. 1000లను చెల్లించి వేలం నందు పాల్గొనవచ్చును. విజయంపొందిన పాటదారుడు వేలం ముగిసిన వెంటనే పాట పూర్తి మొత్తాన్ని చెల్లించి 24గం. లోగా సి.ఆర్.పి.ఎఫ్. అవరణ నుండి బాహనమును తొలగించవలెను. బాహనమును యీ కార్యాలయం నందు ఏ పనిలోనైనా తనిఖీ చేసికొనవచ్చును

davp 561(582) 86

డిపార్టుమెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జి న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్

టెండరు నోటీసు నం. E/68/86

న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, హైదరాబాదు యొక్క EUOP వద్ద EFFP పబ్లైజింగ్ ప్రాంతంనకు మెయిన్ ఎలక్ట్రికల్-స్టేట్ ఫిల్టర్ యూనిట్ ఫ్రీ ఫిల్టర్స్ ప్రైవేటరీ డిడస్టింగ్ క్యాబినెట్, బాల్ ప్రెస్ వాషింగ్ యూనిట్, మెటాలిక్ డిక్టింగ్, వర్క్స్ ఎలక్ట్రికల్ పని వగైరాలతోపాటు డస్ట్ ఎక్స్‌ట్రాక్షన్ & డిస్పోజిమెంట్ సిస్టమ్ సరఫరా జేసి, బిగించి, పరీక్షించి, పని చేయించుటకుగాను ఇటువంటి స్వభావం మరియు స్థాయిగల పనులను నిర్వహించి వున్న అర్హులైన మరియు అంగీకరించబడిన కాంట్రాక్టర్ల నుండి 5-11-86 నుండి 2 గం.ల వరకు సీలువేసిన టెండర్లు మాపటింటెండెంట్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్ న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ ఇనిబిల్ రోడ్డు, హైదరాబాదు-500762 వారిచే కోరబడుతున్నవి. అంచనా విలువ రు 4.70 లక్షలు. దరావత్తు సొమ్ము రు. 10 000 ప్రాతిపదికపై అర్హులైన యీ క్రింది డాక్యుమెంట్లు జతపర్చి సంవి 29-9-86 నుండి 15-10-86 వారి వరకు ఏ పని రోజునయినా ఉ. 10 గం. నుండి సా. 4 గం.ల వరకు టెండరు డాక్యుమెంటు పొందవచ్చును. 1) మేనేజరు సైనస్ న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ హైదరాబాదు వారి పేర్న రు. 100 లకు (తిరిగి ఇవ్వబడదు) క్రాసుచేసిన బి.పి.వో.

2) చెల్లింపులోనున్న యిటీవలి ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేటు.

3) గత 5 యేండ్ల కాలంలో యిటువంటి స్వభావం మరియు స్థాయిగల పనులను నిర్వహించివున్నట్లు నిదర్శనంగా క్లయింట్ల నుండి పొందిన సర్టిఫికేట్లు పెర్ఫార్మెన్సు సర్టిఫికేట్లతోపాటు నిర్వహించిన పనుల జాబితా.

4) ఆర్థికస్థోమత నిదర్శనంగా షెడ్యూల్డ్ బ్యాంకర్ల లేదా అటువంటి వారినుండి పొందిన సాల్వెన్సీ సర్టిఫికేటు.

అసంపూర్తి దరఖాస్తులు పరిగణింపబడవు. ఇతర వివరాలు మరియు వివరమైన టెండరు నోటీసులను యీ కార్యాలయంలో చూడవచ్చును.

davp 645(252)86

నవ వనితా పక్ష పత్రిక
కలువబాల
తప్పక చదవండి

మెమో, నెం, D 3/9355/82 తేది : 23-9-1986

డ్రాపు నోటిఫికేషన్ మరియు డ్రాపు డిక్లరేషన్‌కు సవరణ

హైద్రాబాదు అర్బన్ జిల్లా, హైద్రాబాదు తాలూకాలోని దైరా, గగన్‌మహల్ మరియు రసూల్‌పురా గ్రామాల వద్ద నెలకొని వున్న ట్యాంక్‌బండ్ దిగువ గల నేషనల్ పార్కు యొక్క ఉత్తరం మరియు దక్షిణం వైపున 60' మరియు 40' రోడ్డు నిర్మించు ప్రతిపాదనగానికి సంబంధించి ప్రభుత్వంచే G.o Rt No. 1082 MA. హౌస్ హౌసింగ్ మరియు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు తేది. 6-9-1974 నందు ఆమోదించబడి ఎ. పి. గజెట్ నెం. 39-A తేది. 3-10-74 యొక్క పార్ట్-I తాలూకు సప్లిమెంటులోని 47వ నెంబరు పేజీలో ప్రచురింపబడి వుండి, భూసేకరణ చట్టంలోని సెక్షన్ 4 (1) క్రింద గల డ్రాపు నోటిఫికేషన్ నందును మరియు ప్రభుత్వంచే G.o Rt. No. 1938 MA హౌసింగ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్ తేది. 1-10-1977 నందు ఆమోదించబడి వుండి ఎ. పి. గజెట్ పార్ట్-I, ఎక్స్‌ట్రాఆర్డినరీ నెం. 14 తేది. 1-10-1977 నందు పేజీ నెం. 1 నందు ప్రచురింపబడి వుండి భూసేకరణ చట్టంలోని సెక్షన్ 6 క్రింద గల డ్రాపు డిక్లరేషన్ నందును ఈ క్రింద సవరణ జరపబడినది.

కితం ప్రకటించబడినది			సవరించబడినది		
ఉద్దేశించబడిన నేషనల్ పార్కు యొక్క ఉత్తరం మరియు దక్షిణం వైపున 60'×40' రోడ్డు నిర్మించుట.			నేషనల్ పార్కు యొక్క ఉత్తరం మరియు దక్షిణం వైపున నేషనల్ పార్కును అభివృద్ధి పరచుట. మరియు 40'×60' రోడ్డు నిర్మించుట.		
గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణం ఎ. గుంటలు	గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణం ఎ. గుంటలు
దైరా	5/1	1-18	దైరా	5/1	0-22.3
రసూల్‌పురా	53	2-33	రసూల్‌పురా	53	2-32
మొత్తం : 9-36 ఎకరాలు			మొత్తం : 8-39.3 ఎకరాలు		

(సం) కలెక్టర్,
హైదరాబాద్ జిల్లా

సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, హైదరాబాద్.

ఈ క్రింది పనులను చేయుటకు పనులకు ఎదురుగా చూపిన తేదీలనాడు మ. 3 గం.ల వరకు సి.పి.డబ్ల్యు.డి నకు చెందిన అర్హులైన కాంట్రాక్టర్లు నుండి మరియు ఎం ఇ ఎస్/రైల్వేలు/పి&టి./రాష్ట్ర పి.డబ్ల్యు.డి యొక్క సరియైన జాబితాలోని నుండి అయుటం రేటు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎంక్వికల్) హైదరాబాద్ సెంట్రల్ ఎలక్ట్రికల్ డివిజన్-II, సి.పి.డబ్ల్యు.డి, కర్మాణ్ భవన్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్-500195 వారికి కోరబడుతున్నవి.

పని పేరు	టెండర్ పెట్టుటకు అంచనా మొత్తం రూ.	ధరావత్తు సొమ్ము రూ.	తెరువబడు తేదీ	పని పూర్తికి కాలం	టెండర్ ఖరీదు రూ.
వి.ఆర్.పి (ఏ.టి.బి. క్యాంపస్) హైదరాబాద్ వద్ద వికలాంగుల కోసం స్కిల్డ్ ట్రయినింగ్ వర్క్‌షాప్ నిర్మాణం. సబ్‌హెడ్ : ఇంటర్నల్ ఎలక్ట్రికల్ బిగింపులు & ఫ్యానులు, పవర్ ప్లగ్స్, టెలిఫోన్ కండ్యూట్స్ OH బస్ బార్.	1,71,907	4,298	9-10-86	10 నెలలు	104

టెండర్లు అదేరోజు మ. 3-30 గం.లకు కాంట్రాక్టర్ల సమక్షంలో తెరువబడును. టెండరు డాక్యుమెంట్లు/స్పెసిఫికేషను వగైరాలను పైన చూపిన టెండరు ఖరీదును చెల్లించి (తిరిగి యివ్వబడదు) యిటీవలి ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటును దాఖలుపర్చి, ఏ పనిరోజునైనా సా. 4 గం.ల వరకు పొందవచ్చును.

'గాట్' సమావేశంలో భారత్ అఖండ విజయం

న్యూయార్క్, సెప్టెంబర్ 24:
ముఖ్యమైన ప్రయోజనాలను పదులలో సాధించాడని 'గాట్' సమావేశంలో ప్రధానమంత్రి రాజీవ్‌ను సాధించిందని భారత ఆర్థికమంత్రి శ్రీ వి.పి. సింగ్ తెలిపాడు.

ప్రస్తుత ఉరుగ్వేలో సంభాషణలో ప్రధానమైనది, అంతర్జాతీయ ఆర్థిక సహకారరంగంలో మందకొడితనం దృష్ట్యా యీ చరిత్రం చాలా గణనీయమని ఆయన అన్నాడు. అదరోజులుసాగిన యీ సమావేశాలలో భారత ఉన్నతస్థాయి బృందానికి ఆయన నాయకత్వం వహించాడు.

ఈ సమావేశంలో వెలువడిన అనుకూలపరిణామాల ప్రభావం అంతర్జాతీయద్రవ్య ఆర్థికవిషయాలపైకూడా వుంటుందనీ ఆయన చెప్పాడు. భారత, యితర అభివృద్ధి చెందుతున్న దేశాల దృష్టిలో యీ పరిణామాలు సంతృప్తికరంగా వున్నాయని శ్రీ వి.పి. సింగ్." ఆయనతోబాటు సమావేశంలో పాల్గొన్న భారత ఉక్కుశాఖ మంత్రి శ్రీ కె.సి. పంత్ సంతృప్తిని వ్యక్తం చేశాడు.

ఈ సమావేశం విషయానికి వుంటే ప్రపంచ ఆర్థిక రంగంలో ఏర్పడనున్న పరిణామాలు ఏర్పడవని వాడు విలేఖరులతో అన్నాడు.

ఎంత వత్తిడి వచ్చినప్పటికీ సర్వీసుల రంగంలో వాణిజ్య విషయంలో భారత్ లొంగలేదని వాడు చెప్పాడు. సర్వీసులు గాట్ పరిధిలోనికి చేర్చరాదనే భారత్ పట్టుదలను బ్రెజిల్ బలపరిచింది. వాడు యీ పట్టుదలను నిగ్గించుకున్నాడు.

అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రయోజనాలకు హాని కలుగుతుందనే అభిప్రాయంతో వస్త్రాపులు, సర్వీసులరంగంలో వాణిజ్యం మధ్య సంబంధం వుండరాదని వాడు అన్నాడు.

బాంకింగ్, బీమా, టెలికమ్యూనికేషన్లు వంటి సర్వీసులకు, ఉత్పాదిత వస్తువులకు ముడిపెట్టరాదని వాడు అన్నాడు. అలా జరిగితే సర్వీసుల రంగంలో వైఫల్యం కారణంగా ప్రతీకారంగా దిగుమతులకోత విధించే ప్రమాదం వున్నాయని, తద్వారా అభివృద్ధిచెందిన దేశాలు అణచివేతకు గురవుతాయని శ్రీ సింగ్ చెప్పాడు.

చివరకు అమెరికాతో సహా అనేక అభివృద్ధి చెందిన దేశాలు యీ ప్రతీకార చర్యలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు నిజమైన సమస్యగా తయారవుతాయని గుర్తించాయని, గతంలో అదేశాలకు యీ దృష్టి లేదని శ్రీ సింగ్ చెప్పాడు.

ఒకదశలో అభివృద్ధి చెందిన దేశాలు ప్రతీకార చర్యల విషయంలో గాట్ పరిధిలో హామీలు యివ్వటానికి సిద్ధపడినా భారత్ తిరస్కరించిందని ఆయన తెలిపాడు.

తదనంతర విడత కొత్త సంధానలను గాట్ పరిధిలోకాక గాట్ వెయిమించే ప్రత్యేక సంఘం ఆధ్వర్యంలో జరపాలని సమావేశం నిర్ణయించింది. 'ఉరుగ్వే రౌండ్' పేరిట మంత్రులు బహుముఖీన వాణిజ్య చర్చలు జరుపుతారని సమావేశం ప్రకటించింది.

ఈ చర్చలలో సర్వీసుల రంగంలో వాణిజ్య విషయం చర్చిస్తాడు. ఆ చర్చలలో పరిష్కారాలను గాట్ పరిధిలో చేర్చే విషయాన్ని మరొక మంత్రుల స్థాయి సమావేశం నిర్ణయిస్తుంది.

"రెండు మార్గాలలో అంగీకారానికి వచ్చాం. ఒకటి వస్తువుల వాణిజ్యం రెండవది సర్వీసుల రంగం, ఒకే స్టేషనుకు రెండు రైళ్లు వచ్చి రెండు ప్లాట్‌ఫారంల మీద ఆగటంవంటిది యిది. అక్కడినుండి ఎక్కడికి వెళాలాయో తదనంతర నిర్ణయం మవుతుంది" అని శ్రీ సింగ్ అన్నాడు.

చర్చలలో యిదు పక్షాలూ పట్టువిడుపులు ప్రదర్శించాయని, ప్రతి విషయమూ గాట్ పరిధిలోనే నిర్ణయం కావాలని భావించే అమెరికా పట్టు విడిచిందని శ్రీ సింగ్ చెప్పాడు.

"స్వంత, యితర అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రయోజనాలను ఎరిరక్షించుకుంటూనే బహుముఖీన వాణిజ్య వ్యవస్థ పరిరక్షణ, పటిష్టతం కోసం భారత్ అంతర్జాతీయ సంఘంలో చేరింది" శ్రీ సింగ్ శ్రీ పంత్ చెప్పాడు.

అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రయోజనాల పరిరక్షణలో ట్రైబల్ అత్యంత అనుకూల వైఖరిని ప్రదర్శించిందని, యూరోపియన్ కమ్యూనిటీ పాత్ర నిర్మాణాత్మకంగా వుందని శ్రీ సింగ్ శ్లాఘించాడు.

రష్యా విమానం దారి మళ్ళింపు

మాస్కో, సెప్టెంబర్ 24:
మత్తు పదార్థాల సేవనానికి అలవాటుపడిన ఇద్దరు సోవియట్ పౌరులు తమ దేశానికి చెందిన ఏరోఫ్లాట్-టియు-134 విమానాన్ని మాస్కోకు 1100 కి.మీ తూర్పు దిశగా దారి మళ్ళించుకెళ్లారు.

శనివారం రాత్రి జరిగిన ఈ సంఘటనలో వాడు ఇద్దరు ప్రయాణీకులను కూడా చంపారు. ఆ తర్వాత కమెండోలు కిడ్డరు హైజాకర్లను చంపి విమానానికి విముక్తి కల్పించారని టాస్ వెల్లడించింది.

పశ్చిమాసియా సంబంధాలు

కరాచీ: పాకిస్థాన్‌లో ఇటీవల అమెరికా విమానాన్ని దారి మళ్ళించడానికి ప్రయత్నించిన నలుగురు హైజాకర్లకు పశ్చిమాసియాలోని ఒక ఉగ్రవాద ముఠాతో సంబంధాలున్నట్లు ఈ కేసును దర్యాప్తు జరుపుతున్న అధికారులు తెలియ చేశారు.

ఈ నలుగురు హైజాకర్లు 'ఆత్మహత్యా దళంగా ఏర్పడి పాకిస్థాన్‌కు వెళ్ళారని వాడు తెలిపాడు.

అంతేగాక నలుగురు హైజాకర్లు ఉపయోగించిన ఆయుధాలు చట్టరీత్యా గానీ, చట్ట విరుద్ధంగాగానీ పాకిస్థాన్‌లో దొరికేవికావని ఆ అధికారులు వివరించాడు. దీనినిబట్టి వాడు చేసిన ఈ దాడి జరపడానికే ఆయుధాలను విదేశాల నుండి తెచ్చినట్లు స్పష్టమవుతున్నదని దర్యాప్తు అధికారులు తెలియ చేశారు.

బంజారాహిల్స్ రోడ్ నెం. 14 లో గల కృష్ణారెడ్డి నగర తెలుగు దేశం అధ్యక్షులు ఆధ్వర్యములో దాదాపు 200 చెట్లు నాటారు. వీరితోబాటు రాజ్యసభ సభ్యులు రేణుకాచౌదరి, నగర తెలుగు దేశం కార్యదర్శి యాదగిరి, నగర తెలుగుదేశం కార్యవర్గ సభ్యుడు ఎం. రాజేందర్, ఎర్రగడ్డ మండల అధ్యక్షుడు, ఎం. నారాయణస్వామి పాల్గొన్నారు.

క్రీడారంగం అభివృద్ధిపై ద.కొరియాతో అల్పా చర్చ

పియోల్, సెప్టెంబర్ 24:
భారత ప్రభుత్వ క్రీడాశాఖ సహాయ మంత్రి శ్రీమతి మార్గరెట్ అల్వా దక్షిణ కొరియా మంత్రి శ్రీ లీ-సీ-కెను కలుసుకున్నాడు. రెండు దేశాలకు సంబంధించిన క్రీడారంగ తదితర అంశాలపై వారు చర్చించారు.

పదవ ఆసియా క్రీడల సందర్భంగా భారత్ ప్రదర్శించిన తపాల బిళ్ళలను ఆమె శ్రీ లీ-సీ-కెకు బహూకరించారు. భారతీయ క్రీడాకారులను కూడా కలుసుకుని వారితో విందులో పాల్గొన్నారు.

తొలి ఆసియా క్రీడా జ్యోతిని పట్టుకొన్న అందజేయడానికి వచ్చిన ఢిల్లీ లెఫ్ట్ గవర్నర్ శ్రీ హెచ్, ఎల్. కపూర్ స్వదేశానికి 23న బయలుదేరి వెడుతున్నాడు. ఆయన ఒక గోష్ఠిలో మాట్లాడుతూ సియోల్ పౌరులకు పౌర సౌకర్యాల కల్పన తీరు గురించి తాము యీ సందర్భంగా తెలుసుకున్నామని చెప్పాడు. దక్షిణ కొరియా జనాభాలో నాలుగవ వంతు రాజధానిలోనే వున్నారు.

ఉత్కళ్ విశ్వవిద్యాలయం నిరవధికంగా మూసివేత

భువనేశ్వర్, సెప్టెంబర్ 24:
ఉత్కళ్ విశ్వవిద్యాలయంలో పోస్టుగ్రాడ్యుయేట్ విభాగాలను నేడు నిరవధికంగా మూసివేశాడు. వెంటనే హాస్టళ్ళను ఖాళీ చేయవలసిందిగా విద్యార్థులను అధికారులు కోరారు.

కొందరు పి. జి. విద్యార్థులు ఒక ప్రైవేట్ బస్సును యూనివర్సిటీ కాంపస్‌లోకి హైజాక్ చేసి దానికి నిప్పు అంటించిన దరిమిలా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు పైవిధంగా ఉత్తర్వులు చేశారు.

ఆరోపణలు : మసాల ఈరన్న ఖండన

ఆదోని, సెప్టెంబరు 24:
ఎస్. ఎఫ్. ఐ. డి. వై. ఎఫ్. ఐ. కార్యకర్తలపై కాను దౌర్జన్యం చేయిస్తున్నానని, తన అనుచరులు 30 మంది ఆలూరు డి. వై. ఎఫ్. ఐ. కార్యదర్శి శ్రీమదు, ఆయన సోదరులను తీవ్రంగా గాయపరచారని వెలువడిన వార్తలు అసత్యాలని ఆలూరు కాసన సభ్యుడు శ్రీ మసాల ఈరన్న ఖండించాడు.

ఈ నెల 20వ తేదీన కొన్ని పత్రికలలో (ఆంధ్ర పత్రిక కాదు) వచ్చిన యీ వార్త పూర్తిగా నిరాధారమైనదని ఆయన విలేఖరులతో అన్నాడు.

అరెండుసంస్థల కార్యకర్తలు ఆలూరు తదితర గ్రామాలలో అశాంతి, అలజడి కలిగేవిధంగా ప్రవర్తిస్తున్నారని ఆయన ఆరోపించాడు. విద్యార్థులనుఎస్.ఎఫ్.ఐ.లో చేరమని వాడు బలవంతం చేస్తున్నారని, ఎప్పుడూ పైకిలుచైనవంటి ఆయుధాలు తిరుగుతున్నారని శ్రీ ఈరన్న అన్నాడు.

ఈ విషయం పోలీసులకు తెలిసినా ఎలాటి చర్య చేపట్టలేదని ఆయన విమర్శించాడు. ఇటీవల ఎస్.ఎఫ్.ఐ. కార్యకర్తలు ఆర్థగేరి, ఆలూరు, తదితర గ్రామాలలోని హాస్టళ్ళపై దాడిచేసి పిల్లలకోసం వండిన ఆహారం అంతాతినిపోయారని కూడా శ్రీ ఈరన్న తెలిపాడు.

(శ్రీ మదు, శ్రీ నరసప్ప అనే వ్యక్తిని పైకిలు చైనుతో కొట్టి గాయపరిచారని తాను జిల్లా పోలీసు అధికారులకు కూడా ఫిర్యాదు చేసినా ఎలాటి చర్యా తీసుకోలేదని, 8 సంవత్సరాల బాలికను బల్లెంతో పొడిచారన్న ఆరోపణలో శ్రీ లీమన్న, మరొక నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారని ఆయన చెప్పాడు, అయితే ఆ గాయం బల్లెంతో చేసినది కాదని డాక్టరు ధృవీకరించారని, పోలీసులు తె.దే., ఎస్.ఎఫ్.ఐ. కార్యకర్తలకు మద్దతు ఇస్తూ అమాయకులయిన కాంగ్రెస్ కార్యకర్తలను వేధిస్తున్నారని శ్రీ ఈరన్న ఆరోపించాడు.

3, 4, 5, తరగతులు చదివే 10 మంది పిల్లలను పంపి" డిగ్రీ కళాశాల కావాలి". "800 టి. ఎం. సి. నీరు కావాలి" అని వినిపించాలని తెలియచేశారని. కళాశాలకు భూమి, డబ్బు ఎవరు యిచ్చారని తాను ప్రశ్నించినప్పుడు వాడు సమాధానం చెప్పలేకపోయారని ఆయన అన్నాడు.

ఈరన్నపై ఆరోపణలు అసత్యాలే

ఆలూరు, సెప్టెంబర్ 24:
కాసన సభ్యుడు శ్రీమసాల ఈరన్నపై భారతవిద్యార్థిసంస్థ, ప్రభాతంత్ర యువజన సమాఖ్య కార్యకర్తలు జిల్లా కార్యదర్శులు ఆరోపణలు చేయటం శోచనీయమని ఆలూరు పట్టణ యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీఓబుళేశు ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశాడు.

ఆలూరు ప్రభాతంత్ర విద్యార్థి సమాఖ్య కార్యదర్శి శ్రీమదు, ఆయన సోదరిపై శ్రీఈరన్న అనుచరులు దౌర్జన్యం జరిపారన్న ఆరోపణలో విజంలేదని ఆయన ఖండించాడు. సమాఖ్య నాయకులుగరంలో అనేక దౌర్జన్యాలు జరిపిన దాఖలాలు వున్నాయని శ్రీఓబుళేశు అన్నాడు.

సమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రీధనుంజయుం నిజా విజాలు గణించకుండా ఆలూరు సమాఖ్య నాయకులను సమర్థిస్తూ ప్రకటన చేయటం ప్రజా వ్యతిరేక చర్య అని ఆయన అన్నారు. శ్రీ ఈరన్న హాస్టలు వార్డెన్ల కొమ్ము కాస్తున్నారన్న ఆరోపణలు సత్యదూరమైనవని, విద్యార్థి నాయకులే హాస్టళ్లలో ప్రవేశించి దౌర్జన్యాలు జరిపిన సంఘటనలు గతంలో అనేకం వున్నాయని శ్రీఓబుళేశు ఆరోపించాడు.

ప్రజాసేవలో నిమగ్నమై, కడుపుతో అల్లాడుతున్న ఆలూరు సమితిలో ఎన్నో మంచి పనులు చేస్తున్న శ్రీ ఈరన్నపై ఇకముందు తప్పుడు ప్రకటనలు, ఆరోపణలు చేస్తే సహించబోమని శ్రీఓబుళేశు హెచ్చరించారు.

దుస్తుల పంపిణీ

ఆలూరులోని గిరిజన విద్యార్థుల హాస్టలులో విద్యార్థులకు ఎం. ఎల్. ఎ. శ్రీమసాల ఈరన్న దుస్తులు పంపిణీ పెట్టాడు.

సమితిలోని కడవు నివారణకు రాష్ట్ర ప్రభుత్వం తదిన చర్యలు చేపట్టలేదని ఆయన ఆర్డీవో శ్రీలక్ష్మీనారాయణకు యిచ్చిన వినతి పత్రంలో విమర్శించాడు. పట్టణంలో కొందరు తమ యిళ్లలోని కుళాయిలకు మోటారు బిగిస్తున్నారని, వారిపై చర్య తీసుకోవాలని ఆయన కోరాడు.

అభివృద్ధి పనుల అమలులో కొందరు అధికారులు అడ్డుపడుతున్నారని, ఆలూరు గ్రామ పంచాయితీ కార్యనిర్వాహణ అధికారి శ్రీ వెంకటాద్రిని బదిలీ చేయించటానికి కొందరు తె.దే. నాయకులు ప్రయత్నిస్తున్నారని శ్రీఈరన్న విలేఖరుల వద్ద ఆరోపించాడు. (కం)

సిద్ధిపేటఎం.ఎల్.ఎ. రాజీనామాచేయాలి

సిద్ధిపేట, సెప్టెంబరు 24:
మెదక్‌లో మహిళా పాలిటెక్నిక్ స్థాపనకు ప్రాముఖ్యత ఉత్తర్వు జారీచేసింది. అయితే సిద్ధిపేటలో పి.జి. కేంద్ర స్థాపన విషయంలో యింకా తుదినిర్ణయం తీసుకోలేదని పంచాయితీరాజ్ మంత్రి శ్రీ కరణం రామచంద్రరావు ప్రకటించినందున స్థానిక శాసనసభ్యుడు శ్రీ కె. చంద్రశేఖరరావు పెంటనేరాజీనామా చేయాలని పట్టణ టి.జె.పి. ప్రధాన కార్యదర్శి శ్రీ వేంకటేశం డిమాండ్ చేశాడు.

ఇటీవల మెదక్‌లో ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి గ్రంథాలయ భవనాలను ప్రారంభిస్తూ శ్రీ కరణం రామచంద్రరావుపై ప్రకటన చేశాడు.

సిద్ధిపేటలో మహిళా పాలిటెక్నిక్, పి. జి. కేంద్రం నెలకొల్పకపోతే తాము రాజీనామా చేసి ప్రజా జీవితం నుండి తప్పుకుంటామని శ్రీ చంద్రశేఖరరావుతోబాటు ఆయన తె.దే. అనుచరులు కూడా బహిరంగంగా ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశాడు. ఇటీవల కిరాణా సంఘభవన ప్రారంభంలో కూడా శ్రీ చంద్రశేఖరరావు తన ప్రకటనను పునరుద్ఘాటించారని ఆయన తెలిపాడు.

అందువల్లవాడు తమ పదవులకు రాజీనామాచేసి మహిళా పాలిటెక్నిక్, పి. జి. కేంద్రాల స్థాపనకు ఉద్యమించాలని శ్రీ వేంకటేశం తె. దే. నాయకులను కోరాడు.

మంత్రి శ్రీ రామచంద్రరావు మెదక్ జిల్లాకు చెందినప్పటికీ, అన్ని పియోజక వర్గాలను అభివృద్ధి చేయటానికి ప్రయత్నించటంలేదని, కేవలం స్వంత నియోజక వర్గమైన మెదక్ అభివృద్ధికే ఆయన కృషి చేస్తున్నారని శ్రీ వేంకటేశం లీవ నిరసనవ్యక్తం చేశాడు.

సిద్ధిపేట నియోజక వర్గం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని, గత రెండు దశాబ్దాలుగా యీ నియోజక వర్గం ఎంతమాత్రమూ అభివృద్ధి చెందలేదని శ్రీ వెంకటేశం విచారం వ్యక్తం చేశాడు.

సేవాభావం ముఖ్యం

ఎక్కువ ప్రతిఫలాన్ని ఆశించకుండా సేవాభావంతో పనిచేసి గ్రామీణులలో నిరక్షరాస్యతా నిర్మూలనకు కృషి చేయాలని బొమ్మాట శాసనకర్త శ్రీ డి. రామచంద్రారెడ్డి వయోజన విద్యాకేంద్ర అధ్యాపకులకు పిలుపునిచ్చారు.

సిద్ధిపేట సమితి వయోజన విద్యా శిక్షణా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అక్షరాస్యతలో మన రాష్ట్రం 8వ స్థానంలో వుందని ఆయన అన్నాడు. అక్షరాస్యత పెరిగిననాడే సమాజం పురోగతిని సాధిస్తుందని ఆయని చెప్పాడు.

శ్రీయుతులు నర్సారెడ్డి, ప్రభాకరరెడ్డి, దుర్గారెడ్డి ప్రసంగించారు. సిద్ధిపేట, గజ్వెల్లి సమితులలో 150 మహిళా వయోజన విద్యా కేంద్రాలు 150 పుస్తకాల విద్యా కేంద్రాలు పని చేస్తున్నాయి. (కం)

రైలు ప్రమాదంలో ఇద్దరి మృతి

కలకత్తా, సెప్టెంబర్ 24:
నైహతి స్టేషన్‌లోకి వస్తున్న కల్యాణి సీల్దా రైలు ఎలెక్ట్రిక్ రైలు ఇంజన్‌తో ఢీ కొన్నది. పరిణామంగా ఇద్దరు మరణించారు. మరో ఐదు గురు గాయపడ్డారు.

ఈ ప్రమాదంలో ఎలెక్ట్రిక్ రైలు ఇంజను చక్రాలు 8, రెండు రైలుబోగీలు పట్టాలు తప్పాయి.

సలంద్రకు జర్నలిస్టుల సమాఖ్య నివాళులు

శ్రీనగర్, సెప్టెంబరు 24:
ఇటీవల హైదరాబాద్‌లో అకాల మరణం చెందిన ఆంధ్రప్రభ ప్రతినిధి శ్రీ సలంద్రకు అఖిలభారత వర్కింగ్ జర్నలిస్టుల సదస్సు నివాళులర్పించింది.

కేంద్ర ఊరిజం శాఖ మంత్రి శ్రీ ముఫ్తి మహమ్మద్ సయ్యద్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో శ్రీ సలంద్ర మృతిపట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ రెండు నిముషాల పాటు మౌనాన్ని పాటించారు.

పిల్లలమర్రి టీచరుపై ఆరోపణ

నూర్యాపేట, సెప్టెంబర్ 24:
పిల్లలమర్రి జిలా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు పండితుడు శ్రీ ఎం. మట్టయ్య తనను మోసగించి డబ్బు, 600 కాజేశారని యర్కుపరం గ్రామస్థుడు శ్రీ రాజుల గురవయ్య ఆరోపించాడు.

1986 మార్చి నెలలో జరిగిన 10 వ తరగతి పరీక్షలో తన మనుమడు వెంకన్న లాంగ్వేజ్‌లో ఒక్క మార్కు తక్కువయి ఫెయిలయాడని, ఆ మార్కు తాను వేయిస్తానని శ్రీ మట్టయ్య డబ్బు లొంగలేదని వాడు చెప్పాడు. సర్వీసులు గాట్ పరిధిలోనికి చేర్చరాదనే భారత్ పట్టుదలను బ్రెజిల్ బలపరిచింది. వాడు యీ పట్టుదలను నిగ్గించుకున్నాడు.

అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రయోజనాలకు హాని కలుగుతుందనే అభిప్రాయంతో వస్త్రాపులు, సర్వీసులరంగంలో వాణిజ్యం మధ్య సంబంధం వుండరాదని వాడు అన్నాడు.

బాంకింగ్, బీమా, టెలికమ్యూనికేషన్లు వంటి సర్వీసులకు, ఉత్పాదిత వస్తువులకు ముడిపెట్టరాదని వాడు అన్నాడు. అలా జరిగితే సర్వీసుల రంగంలో వైఫల్యం కారణంగా ప్రతీకారంగా దిగుమతులకోత విధించే ప్రమాదం వున్నాయని, తద్వారా అభివృద్ధిచెందిన దేశాలు అణచివేతకు గురవుతాయని శ్రీ సింగ్ చెప్పాడు.

చివరకు అమెరికాతో సహా అనేక అభివృద్ధి చెందిన దేశాలు యీ ప్రతీకార చర్యలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు నిజమైన సమస్యగా తయారవుతాయని గుర్తించాయని, గతంలో ఆదేశాలకు యీ దృష్టి లేదని శ్రీ సింగ్ చెప్పాడు.

ఒకదశలో అభివృద్ధి చెందిన దేశాలు ప్రతీకార చర్యల విషయంలో గాట్ పరిధిలో హామీలు యివ్వటానికి సిద్ధపడినా భారత్ తిరస్కరించిందని ఆయన తెలిపాడు.

తదనంతర విడత కొత్త సంధానలను గాట్ పరిధిలోకాక గాట్ వెయిమించే ప్రత్యేక సంఘం ఆధ్వర్యంలో జరపాలని సమావేశం నిర్ణయించింది. 'ఉరుగ్వే రౌండ్' పేరిట మంత్రులు బహుముఖీన వాణిజ్య చర్చలు జరుపుతారని సమావేశం ప్రకటించింది.

ఈ చర్చలలో సర్వీసుల రంగంలో వాణిజ్య విషయం చర్చిస్తాడు. ఆ చర్చలలో పరిష్కారాలను గాట్ పరిధిలో చేర్చే విషయాన్ని మరొక మంత్రుల స్థాయి సమావేశం నిర్ణయిస్తుంది.

"రెండు మార్గాలలో అంగీకారానికి వచ్చాం. ఒకటి వస్తువుల వాణిజ్యం రెండవది సర్వీసుల రంగం, ఒకే స్టేషనుకు రెండు రైళ్లు వచ్చి రెండు ప్లాట్‌ఫారంల మీద ఆగటంవంటిది యిది. అక్కడినుండి ఎక్కడికి వెళాలాయో తదనంతర నిర్ణయం మవుతుంది" అని శ్రీ సింగ్ అన్నాడు.

చర్చలలో యిదు పక్షాలూ పట్టువిడుపులు ప్రదర్శించాయని, ప్రతి విషయమూ గాట్ పరిధిలోనే నిర్ణయం కావాలని భావించే అమెరికా పట్టు విడిచిందని శ్రీ సింగ్ చెప్పాడు.

"స్వంత, యితర అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రయోజనాలను ఎరిరక్షించుకుంటూనే బహుముఖీన వాణిజ్య వ్యవస్థ పరిరక్షణ, పటిష్టతం కోసం భారత్ అంతర్జాతీయ సంఘంలో చేరింది" శ్రీ సింగ్ శ్రీ పంత్ చెప్పాడు.

అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రయోజనాల పరిరక్షణలో ట్రైబల్ అత్యంత అనుకూల వైఖరిని ప్రదర్శించిందని, యూరోపియన్ కమ్యూనిటీ పాత్ర నిర్మాణాత్మకంగా వుందని శ్రీ సింగ్ శ్లాఘించాడు.

రష్యా విమానం దారి మళ్ళింపు

మాస్కో, సెప్టెంబర్ 24:
మత్తు పదార్థాల సేవనానికి అలవాటుపడిన ఇద్దరు సోవియట్ పౌరులు తమ దేశానికి చెందిన ఏరోఫ్లాట్-టియు-134 విమానాన్ని మాస్కోకు 1100 కి.మీ తూర్పు దిశగా దారి మళ్ళించుకెళ్లారు.

శనివారం రాత్రి జరిగిన ఈ సంఘటనలో వాడు ఇద్దరు ప్రయాణీకులను కూడా చంపారు. ఆ తర్వాత కమెండోలు కిడ్డరు హైజాకర్లను చంపి విమానానికి విముక్తి కల్పించారని టాస్ వెల్లడించింది.

పశ్చిమాసియా సంబంధాలు

కరాచీ: పాకిస్థాన్‌లో ఇటీవల అమెరికా విమానాన్ని దారి మళ్ళించడానికి ప్రయత్నించిన నలుగురు హైజాకర్లకు పశ్చిమాసియాలోని ఒక ఉగ్రవాద ముఠాతో సంబంధాలున్నట్లు ఈ కేసును దర్యాప్తు జరుపుతున్న అధికారులు తెలియ చేశారు.

ఈ నలుగురు హైజాకర్లు 'ఆత్మహత్యా దళంగా ఏర్పడి పాకిస్థాన్‌కు వెళ్ళారని వాడు తెలిపాడు.

అంతేగాక నలుగురు హైజాకర్లు ఉపయోగించిన ఆయుధాలు చట్టరీత్యా గానీ, చట్ట విరుద్ధంగాగానీ పాకిస్థాన్‌లో దొరికేవికావని ఆ అధికారులు వివరించారు. దీనినిబట్టి వాడు చేసిన ఈ దాడి జరపడానికే ఆయుధాలను విదేశాల నుండి తెచ్చినట్లు స్పష్టమవుతున్నదని దర్యాప్తు అధికారులు తెలియ చేశారు.

ఈరన్నపై ఆరోపణలు అసత్యాలే

ఆలూరు, సెప్టెంబర్ 24:
కాసన సభ్యుడు శ్రీమసాల ఈరన్నపై భారతవిద్యార్థిసంస్థ, ప్రభాతంత్ర యువజన సమాఖ్య కార్యకర్తలు జిల్లా కార్యదర్శులు ఆరోపణలు చేయటం శోచనీయమని ఆలూరు పట్టణ యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీఓబుళేశు ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశాడు.

ఆలూరు ప్రభాతంత్ర విద్యార్థి సమాఖ్య కార్యదర్శి శ్రీమదు, ఆయన సోదరిపై శ్రీఈరన్న అనుచరులు దౌర్జన్యం జరిపారన్న ఆరోపణలో విజంలేదని ఆయన ఖండించాడు. సమాఖ్య నాయకులుగరంలో అనేక దౌర్జన్యాలు జరిపిన దాఖలాలు వున్నాయని శ్రీఓబుళేశు అన్నాడు.

సమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రీధనుంజయుం నిజా విజాలు గణించకుండా ఆలూరు సమాఖ్య నాయకులను సమర్థిస్తూ ప్రకటన చేయటం ప్రజా వ్యతిరేక చర్య అని ఆయన అన్నారు. శ్రీ ఈరన్న హాస్టలు వార్డెన్ల కొమ్ము కాస్తున్నారన్న ఆరోపణలు సత్యదూరమైనవని, విద్యార్థి నాయకులే హాస్టళ్లలో ప్రవేశించి దౌర్జన్యాలు జరిపిన సంఘటనలు గతంలో అనేకం వున్నాయని శ్రీఓబుళేశు ఆరోపించాడు.

ప్రజాసేవలో నిమగ్నమై, కడుపుతో అల్లాడుతున్న ఆలూరు సమితిలో ఎన్నో మంచి పనులు చేస్తున్న శ్రీ ఈరన్నపై ఇకముందు తప్పుడు ప్రకటనలు, ఆరోపణలు చేస్తే సహించబోమని శ్రీఓబుళేశు హెచ్చరించారు.

నారాయణపేటలో గణేశ నిమజ్జన ఉంగింపు సందర్భముగా గురువారమునాడు జరిగిన ఊరేగింపులో చౌడేశ్వరి యువజన సంఘం వారు అలంకారముతో నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దృశ్యం.

ఎస్.ఐ. పోలీసులను మెరాప్‌చేసిన గ్రామస్థులు

జోగిపేట, సెప్టెంబర్ 24:
జోగిపేట పోలీసుస్టేషను పరిధిలోని సూర్‌రెడ్డి ఇటిక్యాలగ్రామంలో చెన్నయ్య, ఎల్లమ్మ అనేవాడు దాణాపతి చేస్తున్నారనే అనుమానంతో గ్రామస్థులు చిత్రహింసలు పెడుతూండగా అక్కడకువెళ్ళిన ఒక ఎస్.ఐ. నలుగురు పోలీసులను గ్రామస్థులు ఘెరావ్ చేశారు.

శ్రీ యాదయ్య అనే వ్యక్తి చేసిన ఫిర్యాదు మేరకు పాపన్నపేట ఎస్. ఐ. శ్రీ విఠల్, నలుగురు పోలీసులతో వెళ్లగా వారిపై దాడి చేయగా ఐదుగురు సైనికులు గాయ పడ్డారు, ఐర్మా సరిహద్దున గల 'మోస్' జిలాలో యీ సంఘటన జరిగింది. సైనికుల ఆయుధాలు ఏవీ అపహరించుకు పోలేదు, భద్రతకుగట్టి ఏర్పాట్లు జరిగాయి. దగా చేసినవాడు బర్మాలో చొరబడి వుంటారని భావించబడుతున్నది.

నాగా విద్రోహుల దాడిలో సైనికులకు గాయాలు

కోహిమా, సెప్టెంబరు 24:
నాగభూమి జాతీయ సోషలిస్టు మండలి కార్యకర్తలు ఒక గస్తీదళంపై దాడి చేయగా ఐదుగురు సైనికులు గాయ పడ్డారు, ఐర్మా సరిహద్దున గల 'మోస్' జిలాలో యీ సంఘటన జరిగింది. సైనికుల ఆయుధాలు ఏవీ అపహరించుకు పోలేదు, భద్రతకుగట్టి ఏర్పాట్లు జరిగాయి. దగా చేసినవాడు బర్మాలో చొరబడి వుంటారని భావించబడుతున్నది.

బరోడా డిప్యూటీ మేయర్ అరెస్ట్

బరోడా, సెప్టెంబర్ 24:
బరోడా పురపాలక సంఘానికి డిప్యూటీ మేయర్‌గా వ్యవహరిస్తున్న శ్రీ నిస్పాబాపు సయ్యద్‌ను నిన్న అర్ధరాత్రి జాతీయ భద్రతా చట్టం కింద అరెస్టు చేశారు.

నగరంలో ఇటీవల అల్లర్లు పెచ్చరిల్లిన తర్వాత ఈ చట్టం కింద ఇప్పటివరకు ఇద్దరిని అరెస్టు చేశారు. నగరంలో నేడు రెండో రోజున కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు.

సి. పి. డబ్ల్యు. డి. హైదరాబాద్

టెండరు నోటీసు

ఈ క్రింది పనికిగాను సి పి డబ్ల్యు డి కి చెందిన అనుమతింపబడిన మరియు అర్హతగల కాంట్రాక్టర్ల నుండి మరియు ఎం ఇ ఎస్, రాష్ట్ర పి డబ్ల్యు డి, రైల్వేలు, పి&టి (సివిల్) బాబితాలోగల అర్హత గల కాంట్రాక్టర్ల నుండి అయిటం రేటు/టెండర్లు భారత రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ – III, సి పి డబ్ల్యు డి, సుల్తాన్‌బజార్, హైదరాబాద్-500001 వారిచే కోరి. 13-10-1986 నాడు మ. 3 గంటల వరకు తిరిగి కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	టెండరు ఖరీదు	అంచనా విలువ	ధరావత్తు సొమ్ము	కాల పరిమితి
1.	దాలాసాగర్, హైద్రాబాద్‌వద్ద సి బి డి క్యాంపస్‌కుగాను శిథిల షెడ్డును నిర్మించుట.	100+ ఎస్ టి	5.19.673	10.393	9 నెలలు

టెండర్లు అదేరోజు మ. 3.30 గంటలకు తెరువబడును. ధరావత్తు సొమ్మును, రిజర్వ్‌బాంక్ ఆఫ్ ఇండియా / స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు డిపాజిట్ చేసి, పొందిన రసీదు చలానను టెండరుతోపాటు పంపవలెను. లేదా డిపాజిట్ యిట్‌కాల్ రసీదురూపంలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియాచే గ్యారంటీ యివ్వబడిన ఏదేని షెడ్యూల్డు బ్యాంక్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబా

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు: 1938_1972.

ఓటులేయవి యొనరించిన నరవర యృపియము తన మనలజునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
మహాభారతము

గంటల పంచాంగం

శ్రీ క్షయ నామ సం. భాద్రపద మాస బ. సప్తమి: గురువారం
1986వ సం. సెప్టెంబరు 25: గురువారం బ. సప్తమి: సా. 7_34., మృగశిర: రా. 3_55, వర్జ్యం: ఉ 7_15 మొదలు 9_03 వరకు,
1986వ సం. సెప్టెంబరు 26: శుక్రవారం బ. అష్టమి: రా. 9_58. ఆర్ద్రా పూర్తి: వర్జ్యం: ప. 1_19 మొదలు 3_06 వరకు.

శ్రీ క్షయ నామ సం. భాద్రపద మాస బ. సప్తమి: 25_9_1986 గురువారం

పత్రికలకు నియమాలు

బ్రిటన్, అమెరికా సంయుక్త రాష్ట్రాల వంటి దేశాలలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ కొనసాగుతోందంటారు. తూర్పు జర్మనీ, సోవియెట్ యూనియన్ వంటి దేశాలలో నియంతృత్వాలు కొనసాగుతున్నట్లు అంగీకరించబడుతోంది. మొదటిరకం ప్రజాస్వామ్యాలకీ, రెండవ రకం నియంతృత్వాలకీ ప్రధానమయిన తేడా ఏమిటి? ఉదాహరణకి, బ్రిటన్‌లో అన్ని దినుసుల చర్చలూ పత్రికలలో, రేడియో_టి.వి.లలో బహిరంగంగా జరుగుతూ ఉంటాయి. ప్రజా ప్రతినిధులుగా పరిగణించబడేవారి మధ్య చర్చలు ఇలాగ బహిరంగంగా జరగటం వలననే మొదటి రకం దేశాలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యాలుగా వర్ణించబడుతున్నాయనవచ్చు. ఇక రెండవ వర్గం దేశాలలో కొన్ని విషయాల తాలూకు ఫిర్యాదుల ప్రస్తావన _ బస్సులు వేళకి బయలుదేరటంలేదనో, విద్యుచ్ఛక్తివరఫరా బాగాలేదనో_ ఉండవచ్చుకాని రాజకీయవాదుల మధ్య చర్చలు లేదా వివాదాల వివరాలు బయటపడవు. ఒకవిధంగా చూసినట్లయితే, రెండు రకాల వ్యవస్థలలోనూ చర్చలు జరుగుతాయి; మొదటి రకం వ్యవస్థలో రహస్యం అంతగా ఉండదు. రెండవ రకం దానిలో రహస్యం పాలే ఎక్కువ_అంటూ ఉంటారు మేధావులు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో రహస్యానికి తావు ఉండటానికి వీలులేదనుకుంటే ఇందులోనూ రహస్యం పాటించటానికి కొందరు ప్రయత్నించవచ్చు. ఇటువంటివారి ప్రయత్నాలు కొనసాగకుండా ఉండేట్లు చెయ్యటం పత్రికల కర్తవ్యం అనే వాదం ఉన్నది. సమాజ శ్రేయస్సుకి భంగకరంగా ఉండే వాటిని వలుగురి దృష్టికి తీసుకువస్తే అవి పంభవించే అవకాశాలు తగ్గుతాయని ఈ వాదాన్ని నమ్మేవారు అంటారు. వారి మాటలలో చాలా నిజం ఉన్నదని అంగీకరించాలి. ముఖ్యంగా అధికారంలో ఉన్నవారి ప్రవర్తన అదుపు తప్పకుండా ఉండేందుకు ప్రచార సాధనాలు బాగా తోడ్పడగలవు. అయితే, అభిప్రాయ ప్రకటనకి స్వేచ్ఛ ఉండాలనేవారు అందరూ పూర్తిగా నమ్మదగిన విషయాలనే పత్రికలలో వర్ణిస్తున్నారా? ఈ ప్రశ్నకి సమాధానం చెప్పటం కష్టం. వార్తా పత్రికలు న్యాయంగా ప్రవర్తిస్తున్నాయో లేదో నిర్ణయించేందుకు భారతదేశంలో ప్రెస్ కౌన్సిల్‌ని ఏర్పాటు చేశారు. కాని ఈ వంస్థ అధ్యక్షుడు జస్టిస్ సేన్ ఇటీవలే (కీ. శే. ఫరులేకర్ స్మారకోపన్యాసాన్ని ఇస్తూ) అన్నట్లు పత్రికల నడవడి ప్రమాణాలని పత్రికలవారే నిర్ణయించుకోవాలి. బయటినుంచి వత్తిడి వస్తే పత్రికల స్వేచ్ఛకి ప్రమాదం కలుగ గలదు. అంత మాత్రాన పత్రికలకి రాసేవారు, ఈ రాతలని అచ్చువేసేవారు వాక్ స్వాతంత్ర్యం దుర్వినియోగం కాకుండా జాగ్రత్త తీసుకోనక్కరలేదని అర్థంకాదు _ అని శ్రీ సేన్ నొక్కి చెప్పారు. పత్రికలవారు కొన్ని నియమాలని తామే నిర్ణయించుకుని వాటిని పాటించాలని ఆయన అన్న మాటలు ఎంతయినా సమంజసంగా ఉన్నాయి.

శ్రీ డూబే దుస్థితి

భారతదేశంలో ముఖ్యమంత్రి పదవికన్నా తక్కువ నిలకడ కల పదవి లేదనిపిస్తుంది. పండిత జవహర్‌లాల్ నెహ్రూ కాలంలో కూడా ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు, చంద్రభానుగుప్త వంటివారు పడిపోయిన మాట నిజమే కాని శ్రీమతి ఇందిరాగాంధీ ముఖ్యమంత్రులని తరుచు మార్చటం ఒక పనిగా పెట్టుకున్నారనిపిస్తుంది. ఆమె తమ పార్టీ, ఇంకొక పార్టీ అనే విచక్షణ లేకుండా ముఖ్యమంత్రులని తీసి, వేస్తూ ఉండేవారు. తమిళనాడులో శ్రీమతి గాంధీ తోటి కాంగ్రెసువారిని ఓడించటానికి ద్రావిడ పక్షాలవారితో ఒప్పందం చేసుకోవటానికే వెనుకాడలేదు. ఈ ఉపాయం ఫలితంగా కామరాజనాడారు రాష్ట్రంలో కాంగ్రెసు రూపురేఖలు లేకుండా నశించిపోయింది. కాంగ్రెసు_ఐ వారు కేవలం మాజీ చలనచిత్ర నటుడు శ్రీ రామచంద్రన్‌ని ఆశ్రయించి కొన్ని స్థానాలలో గెలుపు సాధించగలుగుతున్నారు. కొన్నిసారులు శ్రీ కరుణానిధితో పొత్తుకుదుర్చుకొని చూశారు కాని ఫలితాలు బాగా ఉండకపోవటంతో కాంగ్రెసు_ఐ వారు శ్రీ రామచంద్రన్ పక్షాన్నే ఉంటున్నారు.

ఆంధ్రప్రదేశ్ ఒకప్పుడు శ్రీమతి ఇందిరా గాంధీకి కంచుకోటగా వర్ణించబడేది. మిగిలిన చోట్ల జనతా పార్టీ గెలిచినా ఇక్కడ మాత్రం ఆమెదే పయిచెయ్యిగా ఉండేది. అటువంటి కంచుకోటని పయితం ఆమె తరుచు ముఖ్యమంత్రులని మార్చి [చివరి రోజులలో శ్రీ రామారావుని పడగొట్టించి, మళ్ళీ ఆయననే ముఖ్యమంత్రి పదవిలో కూర్చోపెట్టి] తమ పార్టీ బాగా ఓడిపోవటానికి తోడ్పడ్డారు. ఆమె కుమారుడు శ్రీ రాజీవ్‌గాంధీ పద్ధతులు పెద్దగా మారినట్లు తోచదు. ముఖ్యమంత్రులని నియమించే పద్ధతి ఇంకా కొనసాగుతోందనే అనాలి. బీహారులో డాక్టరు జగన్నాథ మిశ్రాని తొలగించి శ్రీ బిందేశ్వరీ దూబేని నియమించటం జరిగింది. డాక్టరు మిశ్రా తమ ఓటమిని కిక్కురు మనకుండా స్వీకరించేవారుకారు. ఆయన పదవులకుండా శ్రీ దూబేని ఇబ్బంది పెడుతున్నారు. ముఖ్యమంత్రి కలవరపాటు అధికం అయిపోయి ఆయన ప్రధాన మంత్రికి ఫిర్యాదు కూడా చేశారుట. శ్రీ రాజీవ్ గాంధీ ఆయన ఆర్తనాదాన్ని ఆలకించకుండా ఉండరు కాని కేవలం తమ [ప్రధానమంత్రి] మీదనే ఆధారపడటం సరికాదని ఆయన శ్రీ దూబేకి సూచించినట్లు తోస్తుంది. ప్రధానమంత్రి పదవిలో ఉన్నవారు కళ్లాలని ఎప్పుడూ అంత బిగించి పట్టుకోకుండా కొంచెం వదిలినా మంచిదే అనిపిస్తుంది.

పొగాకు వేలం కేంద్రాల ఆవశ్యకత

(గతసంచిక తరువాయి)

1983-84 సంవత్సరపుపంటలో ఆరువేల టన్నులపొగాకును ఈజిప్టు కొనచూపింది. అగ్రి మెంట్లుకూడా పూర్తియ్యాయి. గత దిగంబడులో సరుకుని ఇన్‌స్పెక్ట్‌కూడా చేశారు. అయినాసరే తమవద్ద పైకంలేదని, ఈ పదికోట్ల రూపాయలు సరుకునూ ఇంతవరకూ ఓడిమీది కెక్కించనే లేదు. అయితే వ్యాపారం వద్దనున్న సరుకును స్టేట్ ట్రేడింగ్ కార్పొషన్ గాని లేక పొగాకుబోర్డుగాని తన నెత్తిన వేసుకొనడంవల్ల పెక్కు అవక తవకలకు ఆస్కారమిచ్చినట్లు కాగలదు. 1978లో స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ సరుకు కొనడంలో పది పన్నెండుకోట్ల రూపాయల నష్టం వచ్చింది. 1983లో వీరు ఇరవై కోట్ల రూపాయల పొగాకుకొంటే, అందులో పదికోట్ల రూపాయలు మాయమై పోయాయి. స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ కొన్న సరుకును రీడ్రైయింగ్ కని ప్యాకింగ్‌కని వైజాగ్ వేలు కంపెనీలకు తరల్చడం, అక్కడ సరుకు మారిపోవడంవంటి అవినీతి కార్యకలాపాలపై ఇప్పటికింకావిచారణలు కొనసాగుతూనే యున్నాయి. పైగా ఎన్నడో 1983_84లో అణాకు, అర్ధణాకు రైతులవద్ద అరువు బేరానికి సరుకు ఎత్తుకొచ్చి, దాన్ని వ్యాంకులకు తాకట్టుపెట్టి, రైతులనిప్పటికీ డబ్బులకై తిప్పుతూన్న బడాదొరలు వ్యాపారుల నాదుకొనడానికి, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌ను గానీ, పొగాకు బోర్డును గానీ చేతులు కాల్చుకోమనడం ఆంతి ప్రయోజనాల దృష్ట్యా అభిలషణీయం కాదు. అదే సరుకును వ్యాపారులు నుండి గాక రైతులు నుండి కొనడమంటే, అదొక రకం. కానీ ప్రస్తుత పరిస్థితి అదికాదు. తనకు ప్రస్తుత పరిస్థితిలో ఈజిప్టుకు అరువుచేరానికైనా సరుకును వ్యాపారులు నమ్ముకొనవలసి.

రైతుల నుద్ధరించడానికే తాము వ్యాపారంచేసి నష్టపోయాం కనుక, తాము చేసిన ఎగుమతులపై 15 శాతం కాష్ కాంపెన్సేటరీ అలవెన్సు ఇవ్వాలని పొగాకు వ్యాపారులు వేడుకోలు. గత సీజన్‌లో పొగాకు కొన్నది, అప్పటి పరిస్థితులు కనుగుణంగా. తీరా జరిగిపోయిన వ్యాపారానికి కేంద్రాన్ని ముదరా ఇవ్వమనడం లోని లోగుట్టు మనం గ్రహించాలి. ఎటువంటి రాయితీలైనా, అలవెన్సులైనా సరుకు బ్యారన్ దిగకముందే ప్రకటించబడాలి. అప్పుడే దాన్లో కొద్దిపాటయినా రైతుకు చేరుతుంది. కేంద్రంప్రకటించేరాయితీ, రానున్న సీజను నుండి అమలులోనికి వచ్చేట్లుండాలి.

పదికోట్ల రూపాయల పొగాకును మన దేశం నుండి దిగుమతి చేసుకొని, దానికి బదులు సిగరెట్లని

...బర్ 17 నుంచి ...సప్లిమెంటరీ

...లు

హైదరాబాద్, సెప్టెంబర్ 24 :
...బి. ఎస్సీ., బి. కాం. (సం...రీ) సప్లిమెంటరీ పరీక్షలు నవం...7 నుండి ప్రారంభమవుతాయని ...యా విశ్వవిద్యాలయం పరీక్షల ...లర్ ఒక ప్రకటనలో తెలిపాడు.

...లైటు అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబర్ 24 :
...ద్రమోహన్ అనే పక్షులైటును ...మీపంలో గతరాత్రి పోలీసులు ...చేశారు.
...హన్ కొండపల్లి సీతారామయ్య ...చెందిన వాడని పోలీసులు తెల...గతఏడాదిబాజీపేట రైల్వేస్టేషన్‌లో ...ఇన్‌స్పెక్టర్ శ్రీ యాదగిరిరెడ్డిని ...సిన తీవ్రవాదులకు ఇతడే నాయ...వహించాడని పోలీసులు చెప్పారు. ...కు మరో హత్యతో సంబంధం ...వాడు తెలిపారు.

...డా నిరోధక ...ం క్రింద ఆరుగురి ...స్టు

...ఏలూరుపాడు, సెప్టెంబర్ 24
...మూడులో గత 30రోజులుగా రెండు ...లకు జరుగుతున్న మర్షణ పంద...ఇద్దువర్గాలకు చెందిన ఆరుగురిని ...కొండా 'యాక్టు' క్రింద అరెస్టు ...ఇక్కడ పోలీసువర్గాలు వెల్లడిం...

మూడురోజులుగా అల్లర్లు జరుగు...ంతంలో శాంతిభద్రతలపర్యవేక్షణ ...ఇరవై జిల్లాల నుండి అదనపు ...బలగాలను ఇక్కడికు రప్పిం...కోటి సాయంత్రం 6 నుండి ఉద...గంటలవరకు పట్టణంలో ఎవరూ ...తిరగడానికి వీలులేదని అంక్షల ...రాదు. పట్టణంలో నలుమూలల ...పికెటింగు ఏర్పాటు ...గాంతి భద్రతలను కాపాడడానికి ...విధాల కృషి చేస్తున్నామని హైద...రెంజ్ డి.ఐ.జి. శ్రీ కె.విశ్వనాథ్ ...ఇక్కడ' ఆంధ్రపత్రికకు చెప్పారు.

...కెట్ పాసుల ...రీలో అక్రమాలు

హైదరాబాద్, సెప్టెంబరు 24:
...గరంలో భారత్ - ఆస్ట్రేలియా ...మధ్య జరుగుతున్న ఒక రోజు అంత...ర్జాతీయ క్రికెట్ పోటీకి కాసనసత్యులకు ...పాసులు జారీచేయడంలో అవకతవకలు ...జరిగాయని వి.జె.పి. శాసన సభ్యుడు ...శ్రీ ఎ. వరేంద్ర ఆరోపించాడు. హైదరా...బాద్ క్రికెట్ అసోసియేషన్ కార్య...దర్శి హిస్తున్న ఈ పోటీకి పాసులు జారీ చేసే ...అధికారాన్ని విజిలెన్స్ అర్గనైజేషన్స్ ...డైరెక్టరు జనరల్ శ్రీ రామ మోహన్ ...రావుకు అప్పగించాడు. ముఖ్యమంత్రికి ...శ్రీ చంద్రబాబు నాయుడికి అధికసంఖ్యలో ...పాసులు పంపిన శ్రీ మోహన్ రావు, ...కాసనసత్యులు పాసులకోసం వస్తే ఆ ...ఎమ్మెల్యే నగరంలోనే ఉన్నట్టు భ్రమ ...పడుతు కావాలని వేధించారని శ్రీవరేంద్ర ...ఆరోపించాడు.

జనార్ధన్ రెడ్డి ఖండన

క్రికెట్‌మ్యాచ్ చూడటానికి లాల్‌బహ...దూర్‌స్టేడియంకు వెళ్ళిన అమాయక ...ప్రజలపై పోలీసులు దారుణంగా లాఠీ ...ఛార్జీ చేయడాన్ని నగర కాంగ్రెసు ...ఎమ్మెల్యే శ్రీ పి.జనార్ధనరెడ్డి గన్‌ఫౌండ్రీ ...కాంగ్రెసు కార్పొరేటరు శ్రీ డి.మోహన్ ...వేర్వేరు ప్రకటనలలో తీవ్రంగా విరసిం...చాడు.
...పిరర్థి ఆరోపణల ప్రకారం టికెట్లు ...కొన్న వేలాది మందిని స్టేడియంలోనికి ...వెళ్ళనీయలేదు. కాపానీటికి మించి టికెట్లు ...అమ్మడం వల్లనే ఈ గందరగోళం పరి...స్థితి ఏర్పడింది. క్రికెట్ అసోసియేషన్, ...తెలుగుదేశం ప్రభుత్వం క్రికెట్ పోటీకి ...పరైన ఏర్పాట్లు చేయలేక పోయాడు. ...బ్లాక్‌లో టిక్కెట్లు అమ్మడాన్ని అరికట్టు...లేక పోయాడు.
...లాఠీచార్జిపై దర్యాప్తు జరిపించాలని, ...అందుకు బాధ్యులైన అధికారులపైన ...తగిన శిక్ష తీసుకోవాలని శ్రీ జనార్ధన్ ...రెడ్డి డిమాండ్ చేశాడు. టికెట్లు కొను...క్కున్నా మ్యాచ్ చూడనివే వారికిడబ్బు ...వాపస్ చేయాలని సూచించాడు. టికెట్లున్న ...వారిని పోలీసులు లాఠీలతో బాదుతూ ...తరిమికొట్టినందుకు శ్రీ మోహన్ తీవ్ర ...నిరసన వ్యక్తం చేశాడు.

కదిరి విద్యార్థుల ప్రదర్శన

కదిరి, సెప్టెంబరు 24 :
కదిరి డిగ్రీ కళాశాలకు చెందిన సమ...సంగ్రామ పరిషత్ విద్యార్థులు, రాష్ట్ర ...శాఖ పిలుపు మేరకు మంగళవారం ...రగతులు ఏర్పాటుచేశారు. కొత్త ...మీషన్ మూడు నెలలోగా నివేదికను ...పూర్తి చేయాలని, ఆదాయ పరిమితిని ...పెంచాలని వినాదాలు చేసూ ఊరే...గింపు తీశారు. పరిషత్ కార్యదర్శి ...కుమార్ ఈరేగింపునకు అధ్యక్షత ...వహించాడు (కం)

హైదరాబాద్, సెప్టెంబరు 24 :
నికిందరాబాద్‌లోని ప్రూడెన్షియల్ ...సహకార పట్టణ బాంకు లిమిటెడ్ ...అధ్యక్షుడు, డైరెక్టర్లు వరద బాధితుల ...సహాయనిధి నిమిత్తం రు 51,116లు ...ముఖ్యమంత్రికి వ్యక్తిగతంగా అంద...జేశారు.

క్యాచ్‌పట్టి బూన్‌ను 'ఔట్' చేసిన లాంబా, అభినందిస్తున్న మిత్రులు

ద.ఆఫ్రికాపై ఆంక్షలకు సమితిలో తీర్మానం

ఐక్యరాజ్య సమితి, సెప్టెంబరు 24:
నమీబియా పట్ల అమెరికా వ్యవహరిస్తున్న విధానాన్ని విమర్శిస్తూ, నమీబియా భూభాగాన్ని అక్రమంగా ఆక్రమించిన దక్షిణాఫ్రికాపై తక్షణ సమగ్ర ఆంక్షలు విధించాలని కోరుతూ భారత్, 12 ఇతర అలీన దేశాలు సమితి జనరల్ అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి.
నమీబియా సమస్యపై ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక సమావేశం త్వరలోనే ముగియవలసివున్నా ఇంకా వారొక రోజు జరుగుతుందని భావిస్తున్నారు. అలీన దేశాలు ప్రవేశపెట్టిన తీర్మానంలోని కొన్ని భాగాలనైనా పాశ్చాత్య దేశాలు అంగీకరిస్తాయని ఆశిస్తున్నాడు.
నమీబియా సమస్య పరిష్కారానికి సమితి ప్రణాళికను వెంటనే, వేవరకుగా అమలు చేయటానికిగాను భద్రతామండలి సమావేశం వెంటనే ఏర్పాటు చేయాలని యీ తీర్మానంలో కోరారు. నమీబియాలో భద్రతామండలి పాలనకు వెంటనే శర్యలు తీసుకోవాలని కూడా కోరారు.
జనరల్ అసెంబ్లీ, భద్రతామండలి తీర్మానాలను, విర్ణయాలను మూర్ఖంగా తిరస్కరిస్తున్న దక్షిణాఫ్రికా దౌత్యహంకారపాలనను తీవ్రంగా ఖండించాలని కోరారు. నమీబియానుండి దక్షిణాఫ్రికా తన ఆక్రమణ ఆక్రమణను విరమించి, సైనిక, పోలీసు దళాలను ఉపసంహరించాలని వీరు డిమాండ్ చేశారు.
నమీబియా స్వాతంత్రాభికి, సంబంధం లేని విషయాలకు ముడిపెట్టరాదని అమెరికా పాలకులను, దక్షిణాఫ్రికాను యీ తీర్మానంలో కోరారు. అంగోలాలో క్యూబాదళాలు, "విరోధాత్మక కార్యక్రమం" వంటి వాటికి నమీబియా స్వాతంత్ర్యానికి సంబంధంలేదని వీరు అన్నారు. పైగా అమెరికా విధానం దక్షిణాఫ్రికా నమీబియాను అక్రమంగా ఆక్రమించటానికి ప్రోత్సాహం కల్పించిందని వీరు విమర్శించారు.
అలీనదేశాల విదేశాంగ మంత్రుల సమావేశం అనంతరం యీ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. వారిలో భారత విదేశాంగమంత్రి శ్రీ శివశంకర్ కూడా వున్నాడు. యీ తీర్మానం ముసాయిదాను ఆఫ్రికా ఆగ్రశ్రేణి దేశాలు రూపొందించాయి.
ఈసమావేశంలో అనేకమందివిదేశాంగ మంత్రులు దక్షిణాఫ్రికా వైఖరిని ఖండించారు. నమీబియా స్వాతంత్ర్య ప్రణాళికను అమలుచేయటానికిగాను ఐక్యరాజ్యసమితి ధళాలు నమీబియాలో నెలకొనాలని వారు సూచించారు.
ప్రత్యేక సమావేశం కేవలం శర్వాపేక్షకారాదు. నమీబియా స్వాతంత్ర్య సాధనలో స్వాపోకు సహకరించే శక్తులను నమీకరించాలి'' అని బొలీవియా ప్రతినిధి అన్నాడు.
దక్షిణాఫ్రికాపై అంతర్జాతీయ అభిప్రాయాల ఒత్తిడి నిరంతరం కలిగిందని టూటాన్ ప్రతినిధి శ్రీ రాల్‌గీ అల్నాడు. భద్రతా మండలి విర్ణయాల అమలుకు నిర్దిష్ట కార్యక్రమం రూపొందించాలని శ్రీ శివశంకర్ చేసిన ప్రతిపాదనను ఆయన సమర్థించాడు.

విద్యార్థులు పునరుద్ధరించిన ఆలయం

వరంగల్, సెప్టెంబరు 24:
వరంగల్లు జిల్లాలోని ములుగుకు 18.మీ. దూరంలో, కాకరంగ్రామంలో శిథిలమై, విస్మృతమైపోయిన శివాలయాన్ని కాకతీయ విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం విద్యార్థులు పునరుద్ధరించారు.
''వరంగల్లు జిల్లాలోని చారిత్రక కట్టడాల పరిరక్షణ'' కార్యక్రమంలోభాగంగా 12వ శతాబ్దికి చెందిన యీ ఆలయాన్ని మందరతరంగా తీర్చిదిద్దారు. కాకతీయ విశ్వవిద్యాలయ సాయం కళాశాలలో పనిచేస్తున్న ఆన్ని టి వీ శుభకరదాసు. పి.డబ్ల్యు.డి. రోడ్డునుండి ఆలయంవరకూ 30అడుగుల వెడల్పున 18.మీ. రోడ్డు శ్రీ ఎన్. హనుమంతరావు., డా. సి.హెచ్. రాములు నేతృత్వంలో రాష్ట్ర పురావస్తు శాఖ సహకారంతో 12వ పునరుద్ధరణ కార్యక్రమం ప్రారంభించారు.
దేవాలయ పునాదులు బయటపడే విధంగా వాడ ఆలయం చుట్టూ 3అడుగుల లోతు తవ్వారు. శిఖరం, ప్రదక్షిణ పథం, మంటపాలలో భిన్నాలను తొలగించారు. స్తంభాలు, కుడ్యపలకాలు ఆన్ని టి వీ శుభకరదాసు. పి.డబ్ల్యు.డి. రోడ్డునుండి ఆలయంవరకూ 30అడుగుల వెడల్పున 18.మీ. రోడ్డు వేశారు.
భారత ప్రభుత్వ ఎన్. ఎస్. ఎస్. ప్రాంతీయ కేంద్ర కార్యక్రమ సలహాదారుడు శ్రీ శేషారెడ్డి ఆలయాన్ని సందర్శించి కార్యకర్తలను అభినందించారు.
కార్యక్రమం చివరిరోజున సభకు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శంకరయ్య అధ్యక్షత వహించగా ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ టి.వాసుదేవ్ అధ్యక్షత వహించాడు, ఆయన కార్యకర్తలకు సర్టిఫికేట్లు బహూకరించాడు.

ఇందిర హంతకులకు మరణశిక్ష సబబే

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24 :
శ్రీమతి ఇందిరాగాంధీ హత్యకేసు 'అడుదైన కేసులలో కెల్లా అడుదైన' కేసు' క్రిందికి వస్తుందని, సత్వంత్ సింగ్, కేహర్‌సింగ్, బల్‌బీర్‌సింగ్‌లకు ట్రయల్ కోర్టు విధించిన మరణశిక్ష పూర్తిగా సమర్థనీయమని ఢిల్లీ హైకోర్టు పుల్‌బెంచికి చీఫ్ స్పెషల్ ప్రాసిక్యూటర్ శ్రీకె.ఎల్. అరోరా విన్నవించాడు.
హైకోర్టు పుల్‌బెంచి ముగ్గురు నిందితులు మరణశిక్ష పైదాఖలు చేసుకున్న అప్పీళ్ళను విచారిస్తున్నది. మరణశిక్ష విధించడం తప్పనిసరైన శేసు ఏదైనా ఉంటే అది ఈ కేసేనని శ్రీ అరోరా వాదించాడు.
పెషన్స్ కోర్టు మరణ శిక్షను విధించినప్పుడు దానిని హైకోర్టు ధృవీకరించవలసి ఉంటుందని కూడ ఆయన అన్నాడు. మరణ శిక్షను హైకోర్టు ధృవీకరించేంతవరకు విచారణ పూర్తి కాదని ఉపపు చేయడానికి ఆయన సుప్రీంకోర్టు రూలింగ్‌లను ఉదహరించాడు.
డిఫెన్స్ న్యాయవాది అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ మరణ శిక్షను హైకోర్టు ఇంకాధృవీకరించవలసి ఉన్నప్పటికీ అది చెల్లు దాటు అవుతుందనడంలో తనకు ఎటువంటి సందేహం లేదని శ్రీ అరోరా చెప్పాడు.
శ్రీ అరోరా వాదనలు పూర్తయితే రేపు న్యాయవాది శ్రీరాం జెఠ్‌మలానీ తన వాదాన్ని వినిపించడం ప్రారంభిస్తాడు. శ్రీ జెఠ్‌మలానీ కేహర్ సింగ్, బల్‌బీర్ సింగ్‌ల తరపున వాదిస్తున్నాడు.

హుసేబీడు చౌకడిపోఉద్యోగులకు సస్పెన్షన్

ఆలూరు, సెప్టెంబరు 24 :
ఆలూరు మండలంలోని హుసేబీడు గ్రామ చౌకడిపోడీలరు శ్రీ డి. శేకన్నను సస్పెండు చేసినట్లు మండలాధికారి శ్రీ జేమ్స్ తెలిపాడు.
గతంలో ఎన్నికల తరహాలో ఓట్ల ద్వారా శ్రీ శేకన్నను నియమించామని, యీ ఎన్నిక చెల్లదంటూ గ్రామ సర్పంచు హైకోర్టు నుండి డీలరు నియమకం రద్దు ఉత్తర్వులు తెచ్చుకోవడంతో అతడిని తొలగించామని శ్రీ జేమ్స్ చెప్పాడు. నిత్యావసర వస్తువులను ప్రస్తుతం ఆలూరు డీలరు శ్రీ బంగారం చౌదరికి ఒప్పగించాడు.
చాలా కాలంగా గ్రామంలో డీలరు నిప్పు విషయంలో సర్పంచు, ఉపసర్పంచుల మధ్య తగాదాలు ఏర్పడుతున్నాయి. శ్రీ శేకన్న తె. దే. పార్టీకి చెందిన వాడని తెలిసింది.
ఇదిలా వుండగా నిత్యావసర వస్తువులను సక్రమంగా పంపిణీ చేయాలని యిటీవల జరిగిన చౌకడిపో దారుల సమావేశంలో శ్రీ జేమ్స్ హెచ్చరించాడు. పామాయిల్‌ను కిలోల ప్రకారం లెక్కగ్రాన్లు లీటర్‌లో యిస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని శ్రీ జేమ్స్ చెప్పాడు, అలా కాక కిలోల లెక్కనే నూనె సరఫరా చేయాలని ఆయన ఆదేశించాడు.
సబ్సిడీ బియ్యాన్ని కొందడు నల్లబజారులో అమ్ముకుంటున్నాడు. అలా అమ్మకూడదని హెచ్చరిస్తే తమపై ఫిర్యాదులు చేస్తున్నారని చౌకదుకాణాదారులు శ్రీ జేమ్స్‌కు ఫిర్యాదు చేశారు.
ఉన్నతవిద్యా పరిషత్తు ఏర్పాటును రద్దు చేయాలని భారత విద్యార్థి సమాఖ్య ఆలూరుశాఖ మండల కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. దీనికి సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ బి.చిన్న అధ్వర్యం వహించాడు.
రాష్ట్రంలో ఖాళీగా వున్న 28వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని విద్యావంతులయిన నిరుద్యోగభృతి కల్పించాలని వారు కోరారు. ఉన్నతపాఠశాల హాస్టల్ విద్యార్థులకు స్టయిపండ్ రు 100 నుండి రు 150కు కళాశాల విద్యార్థులకు రు 150 నుండి 200లకు పెంచాలని ఫీజులు రద్దుచేయాలని వారు కోరారు.
ఆలూరులో డిగ్రీ కళాశాలను స్థాపించాలని కమితిలోని హాస్టళ్ళ వార్డెన్లు విద్యార్థులను కుక్కలకన్నా హీనంగా చూస్తున్నందున వారిపై కఠినచర్యలు తీసుకుని వారిని పన్పెండు చేయాలని అక్కడ ప్రసంగించిన ఎస్.ఎఫ్.ఐ. కార్యదర్శి శ్రీ గోపాల్ డిమాండు చేశారు.

ఘర్షణలలో మృతి చెందిన నాగన్న కుటుంబానికి రు. 10వేలు

నిజామాబాదు, సెప్టెంబరు 24
నిజామాబాదు పట్టణంలో బుధవారం మధ్య జరిగిన ఘర్షణలలో మృతి చెందిన నాగన్న కుటుంబానికి రు. 10 వేలు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ శ్రీ రాజన్న ప్రకటించాడు.
ఇదే ఘర్షణల్లో మరణించిన యువకుడి కుటుంబ వివరాలు తెలియ లేదనీ, ఇతని కుటుంబానికి గూడా ప్రభుత్వం తరపున రు. 10 వేలు ఇస్తామని ఆయన చెప్పాడు.
అల్లర్లు జరిగిన ప్రాంతాలలో పోలీసులు దాడులు జరిపి పెద్ద ఎత్తున కత్తులు, పిడిబాకులు, తల్వార్లు, సైకిలు చైన్లు స్వాధీనం చేసుకున్నారు. పంపు పి ద్రోహ శక్తులను పెద్ద సంఖ్యలో పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు.
నిన్న రాత్రి నుండి ఈ రోజు సాయంత్రం వరకు పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదు. అయినప్పటికీ గం రాత్రి నుండి పట్టణంలో జన సంచారంలేదు.
పట్టణానికి నడిచిన ఎస్ ప్రయాణీకులను వారి ఇళ్ళకు వెళ్ళేందుకు బస్‌స్టాండు నుండి అర్టీసీ వారు ఎస్సు నడుపుతున్నారు. రైల్వే స్టేషన్‌లో దిగిన ప్రయాణీకులను పోలీసు వాహనాలలో వారి ఇళ్ళకు తీసుకువెడుతున్నారు.
హైదరాబాదు రేంజి డి.ఐ.జి. శ్రీ శ్రీరాంకుమార్, జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎం. వి. రామబంధు రావు, అడిషనల్ ఎస్.పి. శ్రీ జమాముద్దీన్ ఖాన్ గత రాత్రి పత్రికా ప్రతినిధులను తీసుకొని అల్లర్లు జరిగిన ప్రాంతాలను సందర్శించారు. (వి)

సియోల్ క్రీడలు

సియోల్, సెప్టెంబరు 24
ఆసియా క్రీడోత్సవంలో బుధవారం నాడు ఈతపోటీల్లో జపాన్ పెత్తనాన్ని చైనా దెబ్బతీసింది. అయితే సూపర్‌స్టార్ 'లీవింగ్' తీవ్రమయిన ఓటమిని చవిచూడటం ఒక విశేషం. శ్రీ లీవింగ్ ఈతలో ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్, కనీసం అరు స్వర్ణపతకాలు గెల్చుకుంటానని నిన్ననే బహిరంగంగా చెప్పుకున్నాడు. నేడు అయిదు పోటీల్లో నూ మూడింటిలో దక్షిణ కొరియా క్రీడాకారుని చేతిలో మరొక చైనా క్రీడాకారుని చేతిలో ఓడిపోయాడు.
చైనా నేడు మరో నాలుగు స్వర్ణ పతకాలు గెల్చుకుంది. చైనా, జపాన్‌ల మధ్య జరుగుతున్న పతకాల పోటీల్లో ఆసియా క్రీడల పాతరికార్డులు అయిదు నేడు అధిగమించబడ్డాయి.
భారతదేశానికి నేడు కూడా ఏ పతకమూ రాలేదు.

టేబుల్ టెన్నిస్‌లో ఇండియా విజయం

టేబుల్ టెన్నిస్ రెండవ దశ పోటీలలో భారత జట్టు ఇండోనేషియా జట్టును 5_0 స్కోరుతో ఓడించింది. పాకిస్తాన్ జట్టు థాయిలాండ్ జట్టును 5_1 స్కోరులో ఓడించింది.



టాస్ అనంతరం కెప్టెన్‌లు కపిల్‌దేవ్, అలెన్‌బోర్డర్

మెకు. వారికి ట్రాక్టర్ల పంపిణీ

వరంగల్లు, సెప్టెంబరు 24 :
ప్రణాళికపిలో పరకంక్రింద ఏన్నెండు ట్రాక్టర్లను షెడ్యూల్డ్ తరగతుల వారికి సాంఘిక సంక్షేమమంత్రి శ్రీమతి ప్రతిభాభారతి నేడు జరిగిన ఒక కార్యక్రమంలో అందచేశారు.
సుమారు రు. 13లక్షల విలువచేసే ఈ ట్రాక్టర్లవల్ల ఇరవైనాలుగు మందికి సహాయం లభిస్తుందని ఒక్కొక్క ట్రాక్టరుకు ఒక జతమూడువేలు అవుతుంది. 20శాతం మార్జిన్‌మనీగా మిగిలిన అప్పును లబ్ధిదారులు బాంక్‌లోన్ రూపేణా మన్పై అరు నెలల్లో చెల్లించవలసి ఉంటుంది.
వరంగల్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల సహాయ కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసిన ఈసభకు మంత్రి శ్రీ యతిరాజారావు అధ్యక్షత వహించాడు.
శ్రీమతి ప్రతిభాభారతి మాట్లాడుతూ గోదావరి వరదల వలన వరంగల్లు జిల్లాకు కలిగిన నష్టం రు. 43కోట్ల 30 లక్షలని. తాము ఇప్పటి వరకు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ వారికి రు. 46 లక్షలు మంజూరు చేశామని. ఇప్పటి వరకు రాష్ట్రంలో రెండువేల హాస్టళ్లు ఎస్.సి. వారికి వెయ్యి హాస్టళ్ళు బి.సి. వారికి ఉన్నాయని మరో రెండు వందల ఏజైన హాస్టళ్ళు బి.సి. వారి కోసం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెల్పారు. త్వరలో వరంగల్లు జిల్లాలో ఆశ్రమ పాఠశాలను నిర్మిస్తామని మంత్రి చెప్పారు. (వి)

వన్‌డే మాచ్ : ఆస్ట్రేలియా 242/6

హైదరాబాదు, సెప్టెంబర్ 24
బుధవారం ఇక్కడ వర్షంవల్ల అర్ధాంతరంగా ముగిసిన భారత్ - ఆస్ట్రేలియా పరిమిత ఓవర్ల క్రికెట్ పోటీలో ఆస్ట్రేలియా జట్టు 47 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 242 పరుగులు చేశారు. పోటీలో విజయం సాధించాలంటే భారత జట్టు 47 ఓవర్లలో, 5.15 రన్‌రేటుతో 243 పరుగులుచేయాలి.
టాస్ గెలిచిన భారత్ కెప్టెన్ కపిల్‌దేవ్. ఆస్ట్రేలియాజట్టును బ్యాటింగ్ చేయమనికోరాడు. బ్యాటింగ్ ప్రారంభించిన దేవిడ్‌బూన్, జాఫ్ మార్షల్ మొదటి ఓవర్లలో ఎక్కువ పరుగులు సాధించలేక పోయారు.
మొదటి 20 ఓవర్లలో కేవలం 65 పరుగులు చేశారు. ఆ తర్వాత ఆస్ట్రేలియా ఆటగాళ్ళు ధాటిగా బ్యాటింగ్ చేసి 27 ఓవర్లు పూర్తయ్యేసరికి 109 పరుగులు చేశారు. 36 ఓవర్లు పూర్తయేసరికిస్కోరు 152కుచేరింది గ్రిగరిరిచీ ఒక్క ఓవర్లో రెండు సిక్సర్లు, రెండు ఫోర్లతో 22 పరుగులు చేశారు. రిచీ మొత్తం 75 పరుగులు చేసి కపిల్ బౌలింగ్‌లో అవుటయ్యాడు, దేవిడ్ బూన్ 26, మార్ష్ 30, డీన్‌జోన్స్ 48, బోర్డర్ 7, మాథ్యూస్ 20 పరుగులు చేసి అవుటయ్యారు. స్టీవ్ వా 25 పరుగులు చేసి అవుట్‌కాకుండా నిలిచారు. ఎక్స్‌ట్రాలు 11.
భారత బౌలర్లలో రవిశాస్త్రి 2, మదన్‌లాల్, గోపాల్ శర్మ, కపిల్‌దేవ్‌లు తలా ఒక వికెట్ పడగొట్టారు. కపిల్‌దేవ్ 10 ఓవర్లలో 40 పరుగులు, అర్. పి. సింగ్ 4 ఓవర్లలో 19 పరుగులు, మదన్‌లాల్ 9 ఓవర్లలో 60 పరుగులు, రవిశాస్త్రి 10 ఓవర్లలో 36 పరుగులు. మనీందర్ సింగ్ 7 ఓవర్లలో 42 పరుగులు, గోపాల్ శర్మ, 7 ఓవర్లలో 38 పరుగులుఇచ్చారు.
భారత ఇన్నింగ్స్ ప్రారంభించిన శ్రీకాంత్, రమణ్‌లంబాలు జాగ్రత్తగా బ్యాటింగ్ ప్రారంభించారు. కాని శ్రీకాంత్ 14 పరుగులు చేసి అవుటయ్యాడు. రమణ్‌లంబా, అజరుద్దీన్‌లు స్కోరును 37కు పెంచారు. 10.4 ఓవర్లు పూర్తయ్యేసరికి 2_40 గం. సముల సాటు వర్షం ప్రారంభంకావడంతో ఆట నిలిపివేశారు. అప్పటికి భారత్ స్కోరు 41 పరుగులు.
భారతజట్టు : కపిల్‌దేవ్, రవిశాస్త్రి, శ్రీకాంత్, వెంగ్‌సర్కార్, అజరుద్దీన్, మనీందర్ సింగ్, రమణ్ లాంబా, చంద్రకాంత్ పండిట్, మదన్‌లాల్, అర్. పి. సింగ్, గోపాల్ శర్మ, 12వ ఆటగాడు వూదాబాలా.
ఆస్ట్రేలియాజట్టు : అలన్ బోర్డర్, దేవిడ్ బూన్, జాఫ్‌మార్ష్, డీన్‌జోన్స్, గ్రెగరీ రిచీ, గ్రెగరీ మాథ్యూస్, స్టీవ్ వా, బ్రూస్‌రెడ్, దనే గిల్బర్ట్, సైమన్ దేవిస్, డియర్. 12వ ఆటగాడు వలెట్టా అంపైర్లు. ఆర్. వి. రమణి, ఆర్. ఆర్. కదం.
భారత జట్టులో ఆడవలసిన రుపిల్ గవస్కర్ మోకాలి నెప్పి వలన, చేతన్ శర్మ జ్వరం వలన, రోజర్ బిన్నీ మద్రాసు టెస్టులో తగిలిన గాయం వలన ఈ పోటీలో పాల్గొనలేదు.
ఆస్ట్రేలియా జట్టులోని వికెట్ కీపర్ టిమ్ జాహరర్ పాకిస్తాన్‌లో దయర్‌ను వికెట్ కీపర్‌గాను నియమించారు. పేస్ బౌలర్ గిల్బర్ట్‌కు జట్టులో స్థానం కల్పించారు.

గడాఫీ నేతగా పవిత్ర యుద్ధానికి ఇస్లాంనిది

ట్రిపోలీ, సెప్టెంబరు 24 :
ఇస్లాంమత విధ్వంసక వాదులకు వ్యతిరేకంగా పవిత్ర యుద్ధం (జిహాద్) నడపటానికి గాను సహాయం చేయటానికి "ఇస్లామిక్ బాంక్" ను నెలకొల్పాలని ఇస్లామిక్ సంస్థల ప్రపంచ సమావేశం నిర్ణయించింది.
ఈ పవిత్ర యుద్ధంలో ఇస్లామిక్ ప్రపంచానికి లిబియా నాయకుడు కల్నల్ మహమ్మద్ గడాఫీ నాయకత్వం వహించాలని వారు నిర్ణయించారు.
అయిదురోజుల సమావేశం అనంతరం వెలువరించిన ప్రకటనలో పాల్స్తీనా విముక్తి సంధానలవల్ల సాధ్యంకాదని కేవలం సాయుధ పోరాటంవల్లనే సాధ్యమని అన్నారు.
ఈజిప్టును ఇజ్రాయేలు "ఉక్కుకౌగిలి" నుండి విడుదలచేయాలని, గల్ఫ్‌యుద్ధాన్ని విరమించాలని కూడా పిలుపు యిచ్చారు.

రు. 25 వేలు చోరీ

హైదరాబాదు, సెప్టెంబరు 24 :
అమీర్‌పేటలో ఒక వ్యక్తి దృష్టిని మళ్ళించి రు. 25 వేలు దొంగిలించిన ఉదంతం తెలియవచ్చింది.
వెంగళరావు నగర్‌లో కాగితం వ్యాపారం చేసే శ్రీ రామచంద్రరాజు బుధవారం ఉదయం అమీర్‌పేటలోని సిండికేట్ బ్యాంకు నుండి రు. 34 వేలు తీసుకొని, అందులో రు. 9 వేలు కెనరాబాంక్‌లో కట్టారు.
మిగతా రు. 25 వేలు మొత్తాన్ని ఒక నల్ల బ్యాగ్‌లో స్కూటర్ ముందు గల బ్యాగులో ఉంచి స్కూటర్‌ను స్టార్ట్ చేయబోతుండగా, పిచ్చి వేషంలో గల ఒక వ్యక్తి శ్రీ రాజావద్దకు "మదీనా, మదీనా" అంటూ కేకలు వేస్తూ వచ్చి ఆయన చొక్కా పట్టుకొన్నాడు.
శ్రీ రాజు ఆ పిచ్చివ్యక్తిని వదిలించుకొని కొద్ది నిముషాలలో చూసుకోగా, తన స్కూటర్ బ్యాగ్‌లో గల కాష్ బాగ్ మాయమైంది.

టెక్నాలజీ దిగుమతి పై విచారణకు ఆదేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24 :
పారిశ్రామిక అవసరాలకు వాడే నీలికాన్ తయారీ యూనిట్ స్థాపనకు ఒక అమెరికాసంస్థతో 9 కోట్ల డాలర్ల దిగుమతి లావాదేవీ సాగించడం వివాదాస్పదంగా మారినందున వున్నతస్థాయి విచారణకు శ్రీ రాజీవ్‌గాంధి పూనుకున్నారు.
నీలిమ యీ దర్యాప్తు జరుపుతుంది. హెమ్‌లాక్ కెమి - కండక్టర్ కార్పొరేషన్‌తో జరిగిన లావాదేవీకి దారితీసిన పరిస్థితులు, దేశంలో అభివృద్ధి చెందుతున్న మెటలం టెక్నాలజీ గురించిన యదార్థ విషయాలను వున్నతాధికారులు కప్పిపుచ్చడం, ఉత్పాదన సౌకర్యాల పృష్టికి మెటలం సామర్థ్యం గురించి దర్యాప్తు సాగిస్తారు.
స్వదేశీ టెక్నాలజీని ప్రోనిపుచ్చి విదేశీటెక్నాలజీని దిగుమతి చేయాలని సంకల్పించడం గురించిన పూర్తి వివరాలు యీ దర్యాప్తులో బయటపడుతాయి.
పెక్కు స్థాయిలలో విస్తృతమయిన విశ్లేషణ జరిపాక, దేశంలో తయారు కాగల నీలికాన్ ప్రమాణం పరిశీలించాక యీ విదేశీ టెక్నాలజీ కొనుగోలుకు నిర్ణయం జరిగిందని ఎలెక్ట్రానిక్స్ శాఖ వర్గాల వారు చెప్పారు.
బెంగుళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, పూనేకు చెందిన జాతీయ రసాయనిక లేబొరేటరీలకు చెందిన శాస్త్ర వేత్తల బృందాలు తయారీ మార్గాలను గురించి పరిశీలనలు జరుపుతున్నారు.
మెట్టూడు ఇండస్ట్రీస్ సహకారంలో ఉత్పాదనా స్థాయికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ జేరుకున్నది. 'మెట్రం నీలికాన్' అనే కంపెనీ ఏర్పాటయింది, అచిరకాలంలోనే 25 టన్నుల కెపానిటీ 'పాలినిలికన్' కర్మాగారం పని జరుపుతుంది.
ఇదిలావుండగా అన్ని రాష్ట్రాల కాలుష్య నివారణ సంఘాలకు పూర్తికాలం పనిచేసే అధ్యక్షుడు వుండగా మన రాష్ట్రంలో "ఫుల్‌టైం అధ్యక్షుని" నియమించటం తోడనీయమని అయన అన్నాడు రాష్ట్ర కాలుష్యనివారణ సంఘనిర్మాణం 1981 వాయు (కాలుష్యనిరోధ, నియంత్రణ) చట్టానికి అనుగుణంగా లేదని, వ్యవసాయ, మత్స్య పారిశ్రామిక ప్రతినిధులకు చట్టం నూచించలేదని శ్రీరెడ్డి తెలిపాడు.

కాలుష్యనివారణసంఘాన్ని పునర్నిర్మించాలి

హైదరాబాద్, సెప్టెంబర్ 24 :
పరిసరాల పరిరక్షణ, సమతుల్యతల సాధనలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవటంలో రాష్ట్ర కాలుష్య నివారణ సంఘం పటిష్టంగా లేదని, సిటిజన్స

టాస్ అనంతరం ఫీల్డింగ్‌కు వెడుతున్న భారతజట్టు, బ్యాటింగ్‌కు వెడుతున్న ఆస్ట్రేలియాజట్టు

ఆత్మకూరులో బయోగాస్ ప్లాంటు

ఆత్మకూరు, సెప్టెంబర్ 24

కర్నూలు జిల్లాలోని ఆత్మకూరులో జిల్లా పరిషత్తు ఆధ్వర్యంలో రు 2.75 లక్షల వ్యయంతో బయోగాస్ ప్లాంట్ నిర్మిస్తున్నట్లు గ్రామపంచాయితీ కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. సంజీవరెడ్డి తెలిపారు.

గ్రామపంచాయితీ తన వాటా ధనంగా రు 25 వేలు చెల్లించిందని ఆయన అన్నారు. బ్రాహ్మణ వీధి సమీపంలో నిర్మిస్తున్న యీ ప్లాంటు పూర్తికాగానే 100 యిళ్లకు ఉచితంగా గాస్ కనెక్షన్లు యిస్తారు.

ఆత్మకూరు డిపోకి బహుమతి

డీసెల్ పొదుపుచేసినందుకు ఆత్మకూరు ఆర్టీసీ డిపోకు రాష్ట్ర రోడ్డురవాణాసంస్థ రు. 10 వేలు నగదు బహుమతిని ప్రకటించింది. డిపోలోని మొత్తం 238 మంది కార్మికులకు యీ మొత్తాన్ని యీ నెల 20వ తేదీన డివిజనల్ మేనేజరు శ్రీ సీతారామ్ అందజేశారు.

విద్యుత్సరఫరా ప్రారంభం

కర్నూలు జిల్లా కొత్తపోతులపాడు గ్రామంలో విద్యుత్సరఫరాను యీ నెల 22వ తేదీన నంద్యాల ఎం.పి. శ్రీ ఎం. మద్దారెడ్డి ప్రారంభించారు.

ఆ గ్రామ హరిజన వాడలో క్రాంతి పథంలో నిర్మించిన రహదారులను నందికొట్కూరు ఎం. ఎల్. ఎ. శ్రీ తిమ్మారెడ్డి అదే పథకంలో గ్రామంలో నిర్మించిన అంజనేయ దేవాలయానికి శ్రీ మద్దా రహదారులను కమ్యూనిటీ హాలును రెడ్డి. పాలసేకరణ కేంద్రానికి శ్రీ అత్మకూరు ఎం. ఎల్. ఎ. శ్రీ బి. వెంగళ తిమ్మారెడ్డి శంకుస్థాపనలు చేశారు. రెడ్డి ప్రారంభించారు. (కం)

నేడు 50 వ రోజు

రోజూ 3 ఆటలు



రాధిక (కాప్రా) 2_30 6_00 9_00
వేంకటేశ్వర (గన్నుడిదన్న) 11_00 3_00 6_45 9_0
బాలాజి సిద్దిపేట
శాంతి కామారెడ్డి
రామలింగేశ్వర సూర్యాపేట
అనుపమ (అదిలాబాదు)
నటరాజ్ (మహబూబ్‌నగర్)

—నైజాం : వినోద ఫిలింస్ ఫోన్: 820028

వన్నె గగుర్పొడిచే సాహసకృత్యాలతో మేళవించిన గొప్పచిత్రం

రేపే బ్రహ్మాండమైన విడుదల



"సముందర్"

అా॥ సన్నీడియల్. పూనం ధిల్లాన్. రోహిణి. అనుపంఖేర్. అమ్రిష్‌పురి. ప్రత్యేక తరహా పాత్రలో నవీన్ నిశ్చల్.

రేపటి నుండి ఆదివారం వరకు రోజు 4 ఆటలు

మహేశ్వరి 70 ఎంఎం
మంజు మిలన్ 70 ఎంఎం 11_30 2_45 5_45 & 8_45
రాజాడీలక్స్ 12_15
విపుల్ 70 ఎంఎం 3_30 6_30 9_30
షామ్
సూరజ్ 70 ఎంఎం 12_15 3_15 6_15 9_15

అడ్వాన్సు బుకింగ్ ముమ్మరంగా సాగుతున్నది. ముందుగావచ్చి ఉ॥ 11 నుండి మ. 1గం॥ వరకు & సా॥ 4 నుండి 6 గం॥ మధ్య బుక్ చేసుకోండి.

— వందన రిలీజ

నేడే విడుదల! ఉదయం ఆటతో ప్రారంభం

నేటి నుండి ఆదివారం వరకు రోజు 4 ఆటలు

సంగం థియేటర్ ఎ/సి హైదరాబాద్
ప్యారడైజ్ సికింద్రాబాద్
అమరావతి 70 ఎం ఎం ఎ/సి కైరతాబాద్
షా థియేటర్ ఎ/సి హెచ్ ఎం టి రోడ్
11_00 2_00 6_00 9_00
శ్రీరమణ 70 ఎం ఎం ఎ/సి అంబర్‌పేట 11_15 2_15 6_00 9_00
సత్యం 70 ఎం ఎం ఎ/సి అమీర్‌పేట
రామ్ థియేటర్ ఎ/సి లాలాపేట
శ్రీదేవి ఎ/సి చిలకలగూడ
వెంకటాద్రి 70 ఎం ఎం ఎ/సి బి.హెచ్.ఇ.ఎల్ నగర్ 11_45 2_45 6_45 9_45
కుమార్ 70 ఎం ఎం ఎ/సి కాచిగూడ
గీత ఎ/సి రామచంద్రపురం
రోజు 2 ఆటలు ఉ. 10.30 & మ. 1.30 12_15 3_15 7_15 10_15
రాధిక ఎ/సి వరంగల్
అశోక్ ఎ/సి హనుమకొండ
రాజరాజేంద్ర ఎ/సి నిజామాబాద్

— గోపీకృష్ణ ఫిల్మ్

విజయవంతమైన 28వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు

సుదర్శన్ 35mm ఎ/సి హైదరాబాద్ 2_30 6_00 9_00
అంజలి సికింద్రాబాద్ రోజూ ఉదయం 11_00 గం.లకు
కాకతీయ 70mm (వరంగల్)
సుందర్ (ఖమ్మం)
నాజ్ కామారెడ్డి
నటరాజ్ విజయవాడ
వెంకటేశ్వర సూర్యాపేట
కవిత 70mm (గోదావరిఖని)

నైజాం : సురేష్ ఫిలింస్ డిస్ట్రిబ్యూటర్స్

కొన్ని టిక్కెట్లు మాత్రమే గలవు. టిక్కెట్లు బుకింగ్ ఉ॥ 11 గం॥ నుండి సా॥ 6 గంట వరకు గలదు.

రక్షక భటులకు గ్రంథ చోరుడు దొరికి పోయాడు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 24;

"పుస్తకం వసితా విత్తం పర హస్తం గతం గతం...." అనే శ్లోకం మేరకు ఎవరికైనా పుస్తకాలిచ్చాలంటే ఇబ్బందిగా ఫీలవుతాడు. పుస్తక ప్రియులు పుస్తకాలను ఇళ్ళకు తీసికెళ్ళి వదివాక వాపసు చేసే సదుపాయాలను గ్రంథాలయాలు కల్పించినప్పటికీ అక్కడి పుస్తకాలను దొంగిలించటం మానలేదు కొందరు. చివరికివాళ పోలీసులకు దొరికిపోయాడు.

ఆదిలాబాద్ ప్రాంతానికి చెందిన షేయెల్ అరావతి బి.ఎ. రెండవ సంవత్సరం విద్యార్థి. అంతే కాదు స్టేట్ సెంట్రల్ లైబ్రరీలో సభ్యుడు కూడ.

ఎంచక్కాడు పుస్తకాలు ఇంటికి తీసికెళ్ళి చదవకుండా ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ప్రింటయిన "మైక్రో ఫోటోగ్రఫీ" అనే పుస్తకాన్ని అతడు దొంగిలించే సమయాన పనిగట్టిన అతికాడులు పోలీసులను పిలిపించి అతన్ని అప్పగించారు. అప్జల్‌గంజ్ పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

నేడే చూడండి

విజయవంతమైన 86వరోజు

తారకరామ హైదరాబాద్ 2_30 6_15 9_30
మనోహర్ సికింద్రాబాద్ 2_15 6_30 9_30
రామయ్య చిత్రమందిర్ వరంగల్ (ఉదయం ఆటలు)
కిన్నెరసాని ఖమ్మం (ఉదయం ఆటలు)
ప్రభాత్ విజయవాడ (ఉదయం ఆటలు)
హనుమాన్ మహబూబ్‌నగర్
భవానీ భద్రాచలం
రంగా కోదాడ

— రామకృష్ణ రిలీజ

రోహిణీ దండావతి

ఒడిస్సీ నృత్య ప్రదర్శన

1986 అక్టోబరు 2వ తేదీ సాయంత్రం 7 గం.కు హైదరాబాదు, పబ్లిక్ గార్డెన్స్‌లోని తెలుగు లలిత కళా తోరణంలో

ప్రవేశం ఉచితం



అభినయ ప్రాధాన్యం గల ఒరిస్సా సాంప్రదాయక అలయ నృత్య శైలి ఒడిస్సీ. భగవదారాధనకు అంకితమై, హావ భావ లయ సమ్మిశ్రితమై ఒరిస్సా సాంస్కృతిక వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న ఆ ప్రాంతపు స్వీయశైలి ఒడిస్సీ నృత్యం.

రోహిణీ దండావతి ఒడిస్సీ నృత్య రీతిలో సుప్రసిద్ధ నర్తకి. పద్మశ్రీ కెలూచరణ్ మహాపాత్రో, శ్రీ రమణి రాజన్ జేనా, శ్రీ రఘునాథ్ దత్తాల వద్ద నృత్యం అభ్యసించి, దేశ విదేశాల్లో పలుచోట్ల ప్రదర్శనలిచ్చి కళారసజ్ఞుల మెప్పుపొందిన ప్రముఖ నర్తకి రోహిణీ దండావతి.

నిర్వహణ: కమిషనర్, సమాచార పౌరసంబంధాలు, సాంస్కృతిక వ్యవహారాలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

తెలుగు సమాచారం

విజయవంతమైన 3వ వారం

కిశోర్ 2_15 6_00 9_00
రాజేశ్వర్ 2_15 6_00 9_00

అడ్వాన్సు బుకింగ్ : ప్రతి ఆటకు ఒక గంట ముందుగా.

సూర్య అలీగ్స్ (ఉదయం 11 గం.కు)
రాజ్యలక్ష్మి ఉప్పల్ 2_30 6.30 9_30
రాజా డీలక్స్ (ఉదయం 11_30 గం. కు)
సునీల్ & జెమిని ఎ/సి వరంగల్ (ఉదయం ఆటలు)
విజయ విజయవాడ
వెంకటేశ్వర కరీంనగర్
శ్రీనివాస జగిత్యాల
లక్ష్మి & భాస్కర్ నల్గొండ
దుర్గకళామందిర్ (కొత్తగూడెం)
సత్యం ఖమ్మం
వెంకటేశ్వర (మిర్యాలగూడ)

— పద్మాలయా స్టుడియోస్ ద్వారా విడుదల